# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 ఆదివారం 23 మార్చి2025

DIGITAL EDITION



# 2లక్షల పై ఉన్న రైతులకు ‘నో రుణమాఫీ’



ప్రజా గొంతుక డెస్క్ రుణమాఫీపై వ్యవసాయ శాఖ మంత్రి చేసిన ప్రకటన పట్ల అసహనం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.తెలంగాణలో శాసనసభ సమావేశాలు హాట్ హాట్ గా కొనసాగుతున్నాయి. సభలో అధికార, ప్రతిపక్షాల నడుమ మాటల యుద్ధం నడుస్తోంది. బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా ఒకరి మరొకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి ప్రసంగిస్తుండగా.. విపక్ష బీఆర్ఎస్ నేతలు మధ్యలోనే వాకౌట్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.2 లక్షల రుణమాఫీ పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, ఆ పైన ఉన్నవాటికి లేదని ప్రకటించారు. అంతేగాక ఇప్పటివరకు రూ.2 లక్షల లోపు రుణం ఉన్న రైతుల కుటుంబాలు 25 లక్షలు ఉన్నట్లుగా తమ వద్దకు జాబితా వచ్చిందని, వాటికి 20,616 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. ఇది ప్రభుత్వ నిర్ణయమని మంత్రి స్పష్టం చేశారు. రుణమాఫీ పూర్తి అయ్యిందన్న మంత్రి తుమ్మల నిర్ణయంపై అసహనం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రి చేసిన ప్రకటనలో వాస్తవం లేదని, సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి, వెళ్లిపోయారు.

# కొత్త టోల్ విధానం

ప్రజా గొంతుక డెస్క్ కొత్త టోల్ విధానాన్ని” తీసుకురాబోతున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. ఏప్రిల్ 1 లోపు వినియోగదారులకు సహేతుకమైన రాయితీలతో ప్రభుత్వం కొత్త టోల్ విధానాన్ని ప్రవేశపెడుతుందని అన్నారు.శనివారం బిజినెస్ టుడే మైండ్‌రష్ 2025 కార్యక్రమంలో పాల్గొన్న గడ్కరీ ఈ ప్రకటన చేశారు. టోల్ ఛార్జీల గురించిన ఆందోళనలను పరిష్కరించడం, రోడ్డు మౌలిక సదుపాయాల నిధులను మెరుగుపరచడం ఈ చర్య లక్ష్యం అని అన్నారు. దేశంతో టోల్ వసూల్లు గణనీయంగా పెరిగాయి. 2023-24లో రూ.64,809.86 కోట్లకు చేరుకున్నాయి, ఇది గత సంవత్సరం కంటే 35% ఎక్కువ. 2019-20లో ఈ వసూళ్లు రూ. 27,503 కోట్లుగా ఉన్నాయి.గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఒక వ్యూహాన్ని కూడా గడ్కరీ వివరించారు. భారతదేశ జనాభాలో 65 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని, అయితే ఇది జాతీయ ఆర్థిక వృద్ధికి 12 శాతం మాత్రమే దోహదపడుతుందని చెప్పారు. “మన రైతులు ఆహారాన్ని పండించే వారే కాకుండా, ఇంధన ప్రదాతలు కూడా అవుతారు” అని ఆయన అన్నారు. బయో ఇంధన ఉత్పత్తి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించే వ్యవసాయం అభివృద్ధి విధానాన్ని వివరించారు.





# రాష్ట్ర వ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్ను ఘనంగా నిర్వహించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.శనివారం అసెంబ్లీలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరతా లేదని తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఇఫ్తార్ ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదన్నారు.చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని సూచించారు. లా అండ్ ఆర్డర్, విద్యుత్, మంచినీరు వంటి వాటికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ వైస్ చైర్మెన్ షబ్బీర్ అలీ రోజువారీ సమీక్ష చేస్తారని తెలిపారు.

# జూన్ నాటికి అందరికీ ఇళ్లు పంపిణీ

ప్రజా గొంతుక డెస్క్ టిడ్కో ఇళ్ల కోసం ఎన్నాళ్ల నుంచో ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు మంత్రి నిమ్మల రామానాయుడు గుడ్ న్యూస్ ఇచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో టిడ్కో ఇళ్లను పరిశీలించిన ఆయన, జూన్ నాటికి అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.సందర్భంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, గతంలో జరిగిన ఆలస్యం, టిడ్కో ఇళ్ల ప్రాజెక్ట్‌లో తలెత్తిన సమస్యలు, కొత్త ప్రభుత్వ ప్రతిస్పందన గురించి మంత్రి వివరిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.



# అట్టహాసంగా ఐపీఎల్ ప్రారంభ వేడుకలు

ప్రజా గొంతుక డెస్క్ ఐపీఎల్ ప్రారంభ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈడెన్ గార్డెన్ స్టేడియంను విద్యుత్ లైట్లతో, లేజర్ కాంతులతో అలకరించారు. వేడుకలను చూడడానికి పెద్ద సంఖ్యలో క్రికెట్ ఫ్యాన్స్ స్టేడియానికి తరలివచ్చారుక్రేజీ పాటలతో క్రీడాభిమానులను సింగర్స్ ఉర్రూతలూగించారు. కోల్కతాలోని ప్రఖ్యాత ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఆర్సీబీ, కేకేఆర్ తలపడనున్నాయి. దేశంలోని 13 నగరాల్లో నిర్వహించబోయే ఈ మెగా ఈవెంట్లో 74 మ్యాచ్ (70 లీగ్, 4 నాకౌట్)లు జరగనున్నాయి. టోర్నీలో పాల్గొనబోయే పది జట్లను రెండు గ్రూపులు విభజించారు..



# కృష్ణవేణి స్కూల్ పరీక్ష కేంద్రంను ఆకస్మికముగా సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ,

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ హాలియా:మార్చి:22

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియా కృష్ణవేణి స్కూల్ పరీక్ష కేంద్రం ను ఆకస్మికముగా సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,సబ్ కలెక్టర్, డి.ఎస్.పి రాజశేఖర్ రాజ్, స్థానిక సీఐ జనార్దన్ గౌడ్, ఎస్సై సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు....



# బీచుపల్లి అంజన స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు...

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 22( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం బీచుపల్లి గ్రామంలో ఆంజనేయులు స్వామి దేవాలయం లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి సతీమణి బండ్ల జ్యోతి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగినది.ఈ కార్యక్రమంలో నాయకులు డి.ఆర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులనుఖండిస్తున్నాం

ఎర్ర రమేష్ భువనగిరి మార్చి 22 ప్రజా గొంతుక ప్రతినిధి




యాదాద్రి భువనగిరి జిల్లా లోని రామన్నపేట మండల కేంద్రంలో శనివారం ఏఐవైఎఫ్ తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చినందుకు ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడను అక్రమ అరెస్టులు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఆయన మండిపడ్డారు

# పరీక్షల విధుల్లో అలసత్వం వద్దు - డీఈఓ రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




అచ్చంపేట పట్టణంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సూచించారు.అచ్చంపేట పట్టణా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య, శ్రీ కాకతీయ పాఠశాలల పరీక్షా కేంద్రాల్లో రెండో రోజు జరుగుతున్న పదవ తరగతి హిందీ పరీక్షల నిర్వహణ తీరును శనివారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ పరీక్షల నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం,మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా,ఫ్యాన్లు,తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే,వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు.ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి రెండోవ రోజు పరీక్షలకు మొత్తం 10,551 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 10,527 మంది విద్యార్థులు హాజరయ్యారని,99.77 హాజరు శాతం నమోదయ్యిందని,24 మంది విద్యార్థులు నేటి హిందీ పరీక్షకు గైర్హాజరైనట్లు డీఈవో రమేష్ కుమార్ తెలిపారు.ఆయన వెంట అచ్చంపేట మండల విద్యాధికారి జీవన్ కుమార్, స్ట్రాంగ్ టీచర్ రఘు వర్ధన్ రెడ్డి ఉన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం సద్వినియోగం చేసుకోవాలని

చౌటుప్పల్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు సాయిసుందర్ ముదిరాజ్

ప్రజా గొంతు న్యూస్/ చౌటుప్పల్



ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకం ప్రారంభించడం హర్షనీయమని చౌటుప్పల్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు సాయిసుందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలి ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుంది అన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది స్వయం ఉపాధి పొందేందుకు రూ.6 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. ఒక్క లబ్ధిదారునికి 4లక్షల వరకు రుణం మంజూరు చేసి 60 నుండి 80 శాతం రాయితీ ఇవ్వడం సంతోషకరమన్నారు. అలాగే ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ యువతకు మరియు నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది అన్నారు.

# సందడిగా రంజాన్ షాపింగ్ కస్టమర్లతో కిటకటాలాడుతున్న మదీనా సెలక్షన్స్

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి మార్చ్ 22)




మెదక్ జిల్లా కేంద్రంలో రంజాన్ సందర్భంగా పలు బట్టల షాపుల్లో పండుగ వాతావరణం సందడిగా కొనసాగుతుందిమెదక్ పట్టణంలోనిఅంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న మదీనా సెలక్షన్ లో చిన్నపిల్లలకు పెద్ద పిల్లలకు చాలా రకాలైన వెరైటీలు అందుబాటులో ఉన్నాయని మరియు నిర్వాహకులు వసియోద్దీన్ చెబుతున్నారు

# దళితుల దేవుడు ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మార్చ్ 22 ప్రజా గొంతుక డెస్క్




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల దేవుడు అని ఎమ్మార్పీఎస్ నాయకురాలు బాకారం.లావణ్య అన్నారు ఆమె మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభ లో తీర్మానం చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి పుష్పగుచ్చం అందజేశారు

# ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంలో యువత చేరండి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్

ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం ద్వారా దేశంలోని 500 పై చిలుకు కంపెనీలో ఇంటర్నల్ గా చేరి పని అనుభవం గురించి అవకాశం ఇవ్వడు లభిస్తుంది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు చివరిది ఇప్పటికే ముగిసిన కేంద్రం యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మరికొన్ని రోజులపాటు పొడిగించినది ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకున్న అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఆశీష్ తెలిపారు



ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం

భారత ప్రభుత్వం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే 'ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము' రెండవ దశ ప్రారంభమైంది. ఈ రెండవ దశ దరఖాస్తు ప్రక్రియ తేదీ 31.03.2025 వరకు కొనసాగుతుంది

ఐదేళ్లలో టాప్ 500 కంపెనీల్లో కోటి మంది యువతకు ఇంటర్న్ షిప్ అవకాశాలను అందించడం ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం. ఈ పథకం ద్వారా యువత (12) నెలల పాటు నిజ జీవిత వ్యాపార వాతావరణం, వైవిధ్య మైన వృత్తులు మరియు ఉపాధి అవకాశాలను పొందగలుగుతారు.

పథకంలోని ముఖ్యంశాలు:

1. నెలవారీ భత్యం రూ. 5000 మరియు వన్ -టైం గ్రాంట్ రూ. 6000
2. కనీసం 6 నెలల ఉద్యోగ శిక్షణతో 12 నెలల ఇంటర్న్ షిప్ వ్యవధి .
3. వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందడం, ప్రొఫెషనల్ నెట్వర్క్ లను మరియు ఉపాధిని మెరుగుపరచడం.

అర్హత ప్రమాణాలు:

1. 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు.
2. కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగులు ఉండరాదు.
3. విద్య అర్హతలు: 10వ .12వ .ITI ,పాలిటెక్నిక్,డిప్లొమా, లేదా గ్రాడ్యుయేషన్.
4. గత సంవత్సరం కుటుంబ ఆదాయం రూ . 8 లక్షల లోపు కలిగి ఉండాలి.

సహాయం కోసం 180011 6090 ( టోల్ ఫ్రీ ) లేదా pminternship.mca.gov.in సందర్శించండి.

ఈ క్రింద అందించిన లింకుల ద్వారా వీడియోల రూపంలో మీరు పూర్తి దరఖాస్తు ప్రక్రియను చాల వివరంగా పొందవచ్చు:

1. ప్రొఫైల్ క్రియేషన్ (ఇంగ్లీష్)- https ://www.youtube.com /watch ?v=CRUpP_wlVoO
1. ప్రొఫైల్ క్రియేషన్ (హిందీ)- https ://www.youtube.com /watch ?v=WrCEpQ6BzNU
1. అభ్యర్థి అప్లికేషన్ (ఇంగ్లీష్)- https ://www.youtube.com /watch ?v=tWRODZVbhoE
1. అభ్యర్థి అప్లికేషన్ (హిందీ)- https ://www.youtube.com /watch ?v=0VCbbGfEVbA

కావున ఆసక్తి గల /అర్హతగల అభ్యర్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు.

" అందరం కలిసి ప్రచారం చేద్దాం మరియు మన యువత భవిష్యత్తును తీర్చి దిద్దడంలో సహాయం చేద్దాం"

జనరల్ మేనేజర్
జిల్లా పరిశ్రమల కేంద్రం
కామారెడ్డి జిల్లా

# టి యుజెఎసిజిల్లాఉపాధ్యక్షులుగా చీమకండ్ల శ్రీనివాస్ నియామకం


భువనగిరి మార్చ్ 22 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులుగా చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన చీమకండ్ల శ్రీనివాసును నియమిస్తూ టీయూజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘీశెట్టి క్రిస్టఫర్ శనివారం ఆదేశాలు జారీ చేయడం జరిగింది ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీకి ప్రత్యేకంగా ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞత తెలిపారు తాను టి యుజేఏసీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం టి యు జేఏసీ.తో కలిసి పని చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పబ్బు లక్ష్మయ్య గాజుల యాదగిరి గడ్డం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



# మంత్రి సీతక్కతో సమావేశమైన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారుల వెడల్పు అంశంపై అసెంబ్లీలో మంత్రి సీతక్క చాంబర్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమావేశం గ్రామాలలో పెరుగుతున్న వాహనాల రద్దీ నేపథ్యంలో గ్రామీణ రహదారులను 3.5 మీటర్ల నుండి 5.5 మీటర్ల వరకు పెంచాలని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిగ్రామీణ ప్రాంతాలలో ఎడ్ల బండ్లు తిరిగే రహదారులలో వాహనాల సంఖ్య పెరిగిందని, ప్రతి గ్రామంలోకి కార్లు హెవీ వెహికల్స్ వెళ్తుండడంతో ఇప్పుడున్న రోడ్లు సరిపోవడం లేదని చెప్పిన రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖ అధికారులతో చర్చించి రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల వెడల్పు నిర్ణయాన్ని చేపడతామని హామీ దాంట్లో భాగంగానే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో అసెంబ్లీలోని మంత్రిగారి చాంబర్లో సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రోడ్లను 3.5 మీటర్ల నుండి 5.5 మీటర్ల వరకు వెడల్పు చేస్తున్నామని దానికి సంబంధించిన ప్రపోజల్స్ కూడా రెడీ అయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలుస్తామని తెలిపిన మంత్రి సీతక్కరోడ్ల వెడల్పు కు సంబంధించి ఇంకా ఏమైనా సలహాలు సూచనలు ఉంటే ఇవ్వండని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డిని కోరిన మంత్రి సీతక్క సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

# క్యాసంపల్లి గ్రామంలో ప్రపంచ జల దినోత్సవం. జిల్లా కలెక్టర్.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి.. కరుణాకర్






ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా క్యాసెంపల్లి గ్రామం రైతు వేదికలో నిర్వహించిన ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని భూగర్భ జలాలపై పై అవగాహన సదస్సు భూగర్భ జల శాఖ మరియు కార్టు -ఎన్ జి ఓ సంయుక్తంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరవ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ విచ్చేసినారు. వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులకు మరియు నీటి వినియోగదారులకి సూచనలు ఇచ్చారు అందులో భాగంగా రైతులు వారి యొక్క బోరుబావులు ఎండిపోకుండా వాటికి రీఛార్జ్ స్ట్రక్చర్స్ , ఫాం పౌండ్స్, నీటి కుంటలు నిర్మించుకోవాల్సిందిగా కోరారు. అలాగే తక్కువ నీటిని వినియోగించే ఆరుతడి పంటలను స్ప్రింకర్ల ద్వారా డ్రిప్స్ ద్వారా పండించే పంటలను వేసుకోవాలని కోరారు అదేవిధంగా ఉపాధి హామీ పనుల్లో భాగంగా వారు ఈ నీటి రీఛార్జ్ కు సంబంధించిన కార్యక్రమాలను ఉచితంగా చేసుకోవచ్చని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల శాఖ అధికారి సతీష్ యాదవ్ జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ గారు జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా

సుద్దాల సాయికుమార్ వలిగొండ మార్చి 22 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపడం అవివేకమని ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ అన్నారు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున ముందుగానే పోలీసులు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం ఏమిటని ఆయన అన్నారు తాము ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నప్పటికీ అణచివేసే దొరణి మంచిది కాదన్నారు ప్రజా పాలనపై దృష్టి సారించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు



# కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి 10 కోట్లు కేటాయించాలనివినతి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చాలా కాలనీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు,సిసి రోడ్ల సమస్యలతో సతమతమౌతున్న సందర్భంలో కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ లు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి కొంపల్లి మున్సిపాలిటీలో పియంఆర్ ఎంక్లేవ్ నుండి పామ్ మీడోస్ వరకు, శాంతినగర్ కాలనీ ఆపర్ణ పామ్ గ్రోవ్ సెప్టిక్ ట్యాంక్ వరకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మైకసా స్టేర్లింగ్ రోడ్ నుండి అవని గార్డెన్స్ రోడ్ వరకు నోములస్ నిర్వన నుండి ఆపర్ణ పామ్ డ్రైనేజీ లైన్, జయభేరి కాలనీలో ఓల్డ్ గోడౌన్ రోడ్ నుండి సెంట్రల్ పార్క్ వరకు డ్రైనేజీ లైన్ మరియు సిసి రోడ్లు ఊరచెరువు సుందరికరణ అభివృద్ధి పనుల కోసం 10 కోట్ల రూపాయల నిధులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు.వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ తో పాటు వివిధ కాలనీల సభ్యులు పాల్గొన్నారు.

# మోడల్ ఎంసెట్,నీట్ పరీక్ష కరపత్రాలఆవిష్కరణ.

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు..
ప్రజాగొంతుక.ప్రతినిధి. కామారెడ్డి.కరుణాకర్.




తెలుగు నాడు విద్యార్థి సమైక్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్ మీడియేట్ పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం ఉచిత నమూనా ఎంసెట్ నీట్ పరీక్షను ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఒకటి గంటల వరకు వీఆర్కే అకాడమీలో నిర్వహించడం జరుగుతుందని దానికి సంబంధించిన కరపత్రాలను టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జలిగామ శ్రీకాంత్ లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల సాధన కోసం పోరాటాలు చేయడమే కాకుండా, విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహనను,భయాన్ని తొలగించడం కోసం నిర్వహించడం జరుగుతుందని,పరీక్ష అనంతరం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం 100 మినిట్స్ 100 షార్ట్ కట్స్ అనే కార్యక్రమాన్ని గణిత అధ్యాపకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు.ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జాలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షా విధానానికి, ఎంసెట్,నీట్ పోటీ పరీక్షల విధానానికి చాలా వ్యత్యాసం ఉంటుందని మంచి ర్యాంకు సాధిస్తేనే మంచి కళాశాలలో ఇంజనీరింగ్ మెడిసిన్ పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది ఈ పరీక్షలు రాయడం ద్వారా విద్యార్థులకు ప్రశ్నాపత్రం పైన అవగాహన ఏర్పడుతుందని అన్నారు.పోటీ పరీక్షల్లో ప్రస్తుతం రాసే వారి సంఖ్య లక్షల్లో ఉందని అందుబాటులో ఉన్న సీట్లు వేలల్లో మాత్రమే ఉన్నాయని,సరియైన ప్రణాళికతో ముందుకు వెళితే విజయాన్ని సాధించవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో రవళి సంధ్య ప్రసన్న రజిని వసంత సంతోష ప్రవళిక లు పాల్గొనడం జరిగింది.

# కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ సమావేశం.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.






జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పి.సి.పి.ఎన్.డి.టి.( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా ) చట్టం అమలు కోసం జిల్లా మల్టి మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్. ఛాంబర్ లో నిర్వహించబడినది. ఇట్టి సమావేశంలో జిలా జడ్జ్ గారు మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల్లో రికార్డు లు , రిజిష్టర్ ల నిర్వహణ పకడ్బందీగా ఉండేటట్లు చూడాలి మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా చట్టం లో గల నిబంధనలు అమలు జరిగేలా పర్యవేక్షించాలి మరియు ఈ చట్టం లోని నిబంధనలు పాటించని స్కానింగ్ కేంద్రాల పట్ల కఠిన వైఖరి తో తగు చర్యలు చేపట్టాలని సూచించారు.కలెక్టర్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలను తరచుగా వైద్య శాఖ అధికారులు తనిఖీలు చేస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న స్కానింగ్ కేంద్రాల పై తీవ్రమైన చర్యలు చేపట్టాలని, నిబంధనలు పాటించని కేంద్రాల గుర్తింపు రద్దు చేయాలని సూచించారు . ఇట్టి సమావేశం అనంతరం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించని ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేయకూడదు, ఏవైనా ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ లేకుండా ఉంటే వెంటనే వారికి నోటీసులు జారీ చేయాలని తెలిపారు. ఆర్.ఎం.పి.వైద్యుల పట్ల నిఘా పెంచి అర్హత లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని , అర్హత గల వైద్యులు రాసిన మందులనే మెడికల్ షాప్ లలో ఇవ్వాలని మందుల చీటీ లేకుండా మందులు ఇస్తున్న మెడికల్ షాప్ ల పైన చర్యల కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.. నిబంధనలు పాటించని ఆసుపత్రుల పైన స్కానింగ్ కేంద్రాల పైన చట్ట రీత్యా చర్య ల కోసం అవసరమైతే కేసులు పెట్టాలి సూచించారు.. ఈ సమావేశంలో జిల్లా కోర్టు జడ్జి వర ప్రసాద్ , అడిషనల్ ఎస్.పి. వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారులు.డా.శిరీష, డా.విద్య, డా.ప్రభు కిరణ్, ఇండియన్ మెడికల్ అసోసియేహన్ కార్యదర్శి డా.అరవింద్ , ఇంచార్జి డెమో వేణుగోపాల్ , ఆరోగ్య విస్తీర్ణ అధికారి చలపతి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు..ఇట్లు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, కామారెడ్డి.



# గద్వాలచరిత్రనుకాలగర్భంలో కలుపుతున్న ఘనులు...

కూతవేటు దూరంలో పోలీస్,స్టేషన్,ఉన్నఅర్ధరాత్రిటిప్పర్లతోమట్టిమాఫియా హల్ చల్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియందగ్గరగలపురాతన "కొత్తబావి" గత కొన్నియేండ్లనుండిపిచ్చిమొక్కలతో నిండిపోగా దానిని అలాగే వదలి వేసారు. జిల్లా అభివృద్ధి వేగంగా పెరగడం దానికి తోడు భూమివిలువలకు రెక్కలు రావడం పక్కనే వున్న కొందరినాయకుల కళ్లు పడటంరాత్రికిరాత్రే రాజులునిర్మించినపురాతనబావికాలాగర్భంలోకి వెళ్ళిపోయింది.దీనిపై సీనియర్,సిటీజన్స్,కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా స్పందించినకలెక్టర్,మున్సిపల్ కమిషనర్ కు చరవాణి ద్వారా ఫోన్ చేసిపురాతనఆలయాలను,బావులనుసంరక్షించాలని వాటికి వెంటనే ఫినిషింగ్,వేసిమున్సిపల్ సూచికబోర్డుఏర్పాటు చేయాలనిఆదేశించినట్లు తెలుస్తోంది.ఇప్పటి వరకు ఎలాంటి కదలిక లేకపోవడంతోమరోసారి జిల్లాకలెక్టర్,నుకలవడానికి సీనియర్ సిటిజన్స్ సిద్ధంఅవుతున్నట్లుతెలుస్తోంది. ఏది ఏమైనా గద్వాలచరిత్రపైఅవగాహన ఉండే ప్రతి వ్యక్తి కూడావాటినికోపాడుకొనేలా కృషి చేయాలని పట్టణప్రజలుకోరుతున్నారు.



# ఘనంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ జన్మదిన వేడుకలను నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయిపటేల్, తదితరులు పాల్గొన్నారు,



# ఎల్ ఆర్ ఎస్.పై. ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి. మున్సిపల్ అధికారులతో. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

కామారెడ్డి ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.

కామారెడ్డి జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ మరియు ప్రాపర్టీ టాక్స్ ఆస్తులపై. కామారెడ్డి బాన్సువాడ ఎల్లారెడ్డి పురపాలక సంఘం. కమిషనర్లతో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లతో మరియు రెవెన్యూ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది మరియు రెవెన్యూ ఆఫీసర్లతో తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది జిల్లా కలెక్టర్ జి మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ పై ప్రజల్లో విస్తృతంగా నిర్వహణ అవగాహన చర్యలు కల్పించేలా చేపట్టాలని ఈనెల 31 తారీకు వరకు సెలవు దినాలలో కూడా కార్యాలయ సిబ్బంది తెరిచి ఉంటుంది అందరు అందుబాటులో ఉంటారు మరియు 31 ఆర్థిక సంవత్సరం అయినందున ప్రాపర్టీ టాక్స్ బస్సులపై రైతు ఉంటుంది 100% వసూల్ చేయడానికి కృషి చేయాలని పనిలో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశంలో కమిషనర్లు రాజేందర్రెడ్డి హేమంత్ రాజు. మహేష్..టీ పివోలు ఆర్వోలు ఆర్ఐలు పాల్గొన్నారు.

# ఫోన్ పే యాప్ లో లోన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి  కొత్తగూడెం జిల్లా




ఆర్థిక అవసరం మనందరికీ చాలా సందర్భాలలో వస్తుంది. ఇలాంటి సమయాల్లో, మన దగ్గర పెద్దగా డబ్బు లేనప్పుడు, మనం బ్యాంకు రుణాలను ఆశ్రయిస్తాము లేదా మన ప్రియమైన వారిని అప్పుల కోసం అడుగుతాము. కానీ ఇకపై ఇవన్నీ చేయవలసిన అవసరం లేదు.మీ తక్షణ అవసరాల కోసం ఫోన్ పే యాప్ నుండి కేవలం 5 నిమిషాల్లోనే రూ. 5 లక్షల వరకు రుణం పొందవచ్చు. అది ఎలాగో తెలుసుకుందాం.మనందరికీ తెలిసినట్లుగా, మనం ఇప్పుడు ఎక్కువగా ఆర్థిక లావాదేవీలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తాము. అనేక యూపీఐ యాప్‌లు ఆర్థిక చెల్లింపులను సులభతరం చేశాయి, గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం అన్నీ ఉన్నాయి మరియు చాలా మంది ఫోన్ పే యాప్‌ను ఉపయోగిస్తున్నారు. ఫోన్ పే యాప్ ఉపయోగించి మీరు ఆర్థిక లావాదేవీలు చేయడమే కాకుండా, దాని నుండి రుణం కూడా పొందవచ్చు.అవును, ఇది ఫోన్ పే ద్వారా అందుబాటులో ఉన్న కొత్త ఫీచర్. ఫోన్ పే యాప్ చాలా కంపెనీలకు మధ్యవర్తిగా పనిచేస్తుంది మరియు దీని కారణంగా, మీరు సులభంగా రుణం పొందవచ్చు.ఇక్కడ మీరు కేవలం 5 నిమిషాల్లో రూ. 5 లక్షల వరకు వ్యక్తిగత రుణం పొందవచ్చు. వ్యక్తిగత రుణం  కోసం బ్యాంకుకు తిరగాల్సిన అవసరం లేదు. ఇది ఫోన్ పే నుండి అందుబాటులో ఉన్న కొత్త ఫీచర్.చాలా కాలంగా  ఫోన్ పే ని ఉపయోగిస్తున్న  ఫోన్ పే వినియోగదారులకు ఇది ఒక గొప్ప ఎంపిక, ఎందుకంటే వారు అత్యవసర పరిస్థితుల్లో  ఫోన్ పే యాప్‌ని ఉపయోగించి సులభంగా వ్యక్తిగత రుణం  పొందవచ్చు. ఫోన్ పే ద్వారా లోన్ ఎలా పొందాలి? నేను ఎంత రుణం పొందగలను? ప్రమాణాలు ఎలా ఉంటాయి? ఈరోజు అన్నీ వివరంగా తెలుసుకుందాం..దీని కోసం మీరు ఫోన్ పే యూజర్ అయి ఉండాలి. మీరు ఫోన్ పే యాప్ తెరిచినప్పుడు, లోన్ విభాగం అనే ఆప్షన్ ఉంటుంది, దాని నుండి మీరు పర్సనల్ లోన్ అనే ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు.తర్వాత మీకు ఎంత  లోన్ కావాలో ఇక్కడ నమోదు చేసి,ఈ ఎం ఐ చెల్లింపు ఎంపికను ఎంచుకోవాలి.అప్పుడు మీరు అన్ని నియమాలను పాటించడానికి అంగీకరించాలి.తర్వాత మీరు  లోన్ కోసం అభ్యర్థించిన సమాచారాన్ని పూరించాలి. మీరు అవసరమైన పత్రాలను కూడా జతచేయాలి, అప్పుడు మీకు రుణం లభిస్తుంది.కొన్ని నిమిషాల్లోనే లోన్ మొత్తం మీ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయబడుతుంది.ఈ విధంగా మీరు  ఫోన్ పే నుండి సులభంగా లోన్ పొందవచ్చు.

# జర్నలిస్టులకు సంఘీభావం తెలిపిన న్యూడెమోక్రసీ,ప్రజా సంఘాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి  కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జర్నలిస్టులు ఇంటి స్థలాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్టులకు సంఘీభావం తెలిపిన న్యూడెమోక్రసీ,ప్రజా సంఘాలుగత మూడు రోజులుగా ఇంటి స్థలాల కోసం మండేటెండలో నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్టుల దీక్ష శిబిరాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మరియు ప్రజా సంఘాలు బృందం కలిసి మద్దతు తెలియజేయడం జరిగింది. అనంతరం దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విలేకరుల కోసం పది ఎకరాల స్థలం కేటాయించగా నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీరికి ఇచ్చిన స్థలం కు గజానికి 4000 చొప్పున కట్టాలని ఆంక్షలు పెడుతుంది ఎలాంటి ఆంక్షలు లేకుండా గతంలో కేటాయించిన మాదిరిగానే ఇళ్ల స్థలాలు జర్నలిస్టులకు ఇవ్వాలని వారు అన్నారు. అధికారంలోకి వచ్చే ప్రతి పార్టీ జర్నలిస్టులను అడ్డుపెట్టుకొని ఇంటి స్థలం ఇస్తామని అనేక హామీలకు వాగ్దానం ఇచ్చి వారిని విస్మరిస్తున్నారు అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించింది తెలంగాణను తీసుకొచ్చింది తీసుకొచ్చే విధంగా పోరాటంలోకి ప్రజలని ప్రజాస్వామిక వాదనని చైతన్యం చేయడంలో జర్నలిస్టు పాత్రని మరవకూడదని మరిచిపోలేమని వారన్నారు. ఎన్నో త్యాగాలతో వారు సేవ చేస్తున్నారని ఆ సేవలను గుర్తించి ప్రభుత్వాలు వారిని ఆదుకోవాలని వారన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ పథకాలని ప్రజా సమస్యలని అటు ప్రభుత్వం దృష్టికి ఇటు ప్రజల దృష్టికి తీసుకు రావడంలో ప్రధానపాత్ర పోషిస్తున్నారని వారు అన్నారు. జర్నలిస్టులు ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంగా పనిచేసే వ్యక్తులు వారికి ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇచ్చిన స్థలాలు ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా కోరుతున్నాం. మీరు చేసిన న్యాయమైన డిమాండ్ అని మద్దతు తెలియజేసి వారి ఏ కార్యక్రమం తీసుకున్న భాగస్వామ్యం అవుతామని వారు అన్నారు.ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రణయ్ కుమార్ లు కూడా పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

# ప్రమాద గర్భధారణ నివారణపై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 22 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ఏ ఎన్ ఎం లకు లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం యాప్ పై శిక్షణ మరియు అధిక ప్రమాద గర్భధారణ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . సమీకృతయు శిక్షణలో భాగంగా ఏఎన్ఎం లకు ఎల్ ఎం ఎస్  యాప్ పై డాక్టర్ భవాని అవగాహన కల్పించారు.  ఏఎన్ఎం లను మొదటి దశలో  అందించిన కార్యక్రమంలో శిక్షణ తీసుకుని క్విజ్‌లో పాల్గొని సర్టిఫికెట్లు పొందారా అని డాక్టర్ భవాని  అడిగి తెలుసుకున్నారు.  ఈ కార్యక్రమం పై  సందేహాలు  లను నివృత్తి చేసి ఏఎన్ఎం కు అర్థమయ్యేలా వివరించారు. లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం యాప్‌ను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల రెండవ, మూడవ దశల్లోని అధిక ప్రమాద గర్భధారణ  కూడా సులభంగా తెలుసుకోవచ్చని, వాటిపై క్విజ్‌లో పాల్గొని సర్టిఫికెట్లు పొందవచ్చని డాక్టర్ భవాని  తెలిపారు. ఏఎన్ఎం లు  సులభంగా గర్భధారణ బిడ్డ పెరుగుదల మరియు అభివృద్ధిని తెలుసుకోవడానికి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యాన్ని తెలుసుకోవడానికి కాన్పు తేదీని అంచనా వేయడానికి మరియు కాన్పు అంచనా తేదీ , బాడీ మాస్ ఇండెక్స్, బ్లడ్ ప్రెజర్, హిమోగ్లోబిన్ స్థాయిలు మరియు గర్భిణీ స్త్రీ యొక్క పరిస్థితి (మైల్డ్, మోడరేట్, సివియర్, ఎక్లాంప్సియా) తెలుసుకోవడానికి లర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం  యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.. గర్భిణీల ఆరోగ్యంపై ఏవైనా సందేహాలు ఉంటే వాట్సాప్ ద్వారా అడిగి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎల్ఎంఎస్  యాప్ ఏఎన్ఎం లకు ఎంతవరకు ఉపయోగపడుతుందో తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కె. రాజేశ్వరి, కె. కవిత, కె. సుస్మిత ఏఎన్ఎం లు , రవి కిరణ్ (ఎం సి హెచ్  డి ఈ ఓ ), వి శ్రీనివాసరావు పీహెచ్ఎం మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

# ఏ రోజు నిర్వహించే పరీక్షకు ఆరోజు పరీక్ష ప్రశ్నపత్రాలను పరిశీలించి తరలింపు ప్రక్రియను చేపట్టండిడీఈఓ రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



జిల్లాలో పదో తరగతి పరీక్షలు అత్యంత పారదర్శకంగా సజావుగా కొనసాగుతున్నాయని, రెండోవ రోజు, శనివారం సేకండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్ష 60 కేంద్రాల్లో సాఫీగా జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.నేటి హిందీ పరీక్షకు 10,551 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 10,527 మంది విద్యార్థులు హాజరయ్యారని,24 మంది విద్యార్థులు నేటి హిందీ పరీక్షకు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా  99.77 హాజరు శాతం నమోదైనట్లు డిఈఓ తెలిపారు.పరీక్షల నిర్వాహణలో భాగంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి ఉదయం 8 గంటలకు సీయస్,డివోలతో వైర్లెస్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల విధి నిర్వాహణలో పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియ అత్యంత కీలకమని, ఏ రోజు పరీక్ష ఆరోజు నిర్వహించే ప్రశ్నపత్రాలనే తరలించాలని, ప్రశ్నపత్రాల తరలింపు చేసే సందర్భంలో డబ్బాలపై కోడ్ నెంబర్ లను ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని మాత్రమే తరలింపు ప్రక్రియను నిర్వహించాలని డిఇఓ సూచించారు.విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలకు గురి చేయకుండా సబ్జెక్టుల వారిగా పరీక్షల నిర్వహణ చేపట్టాలని డిఇఓ సూచించారు.పరీక్షా కేంద్రాల్లోకి సేల్ ఫోన్ తీసుకుని రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.శనివారం పరీక్షలను అత్యంత పారదర్శకంగా సజావుగా జరిగేలా జిల్లా వ్యాప్తంగా ఫయింగ్ స్కడ్ బృందాలు 33 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షలను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి చూసి రాతల కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్ రావు, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్, చంద్రుడు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ సెక్షన్ క్లర్క్ సాయి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులకు  పాఠాలు బోధించిన - డీఈవో రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



జిల్లాలోని తెలకపల్లి మండలంలోని రాకోండ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినీలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ కాసేపు పాఠాలు బోధించారు. శనివారం తెలకపల్లి మండలంలోని రాకోండ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని డిఇఓ రమేష్ కుమార్ తనిఖీ చేశారు. విద్యార్థినీలకు అందించే భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు వర్క్ అండ్ ఎనర్జీ, ఆరో తరగతి విద్యార్థులకు హిస్టోరియల్ కన్స్ట్రక్షన్స్ అనే పాఠ్యాంశాలను బోధించారు. కొన్ని ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు క్రమశిక్షణాతో చదువుతూ,ప్రస్తుతం పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులు సిద్ధం కావాలన్నారు. సకాలంలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చొని  ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను డిఇఓ పరీక్షించారు.విద్యార్థులకు పూర్తి స్తాయిలో అర్థం అయ్యిందో లేదో తెలుసుకొని బోధన పద్ధతులను కొనసాగించాలని సూచించారుఅనంతరం పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు.కేజీబీవీ కి అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసి ఎంఈఓ ఆమోదంతో డీఈఓ కార్యాలయానికి పంపించాలని డిఇఓ సూచించారు. అనంతరం రాకొండ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల గణితం, ఆంగ్ల, తెలుగు సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలని ఆదేశించారు.మధ్యాహ్న భోజనాన్ని డీఈవో పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఆయన వెంట తెలకపల్లి ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.



# విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్స్అందజేత

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండల కేంద్రం ఆరెగూడెం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రెడ్డి బావి గ్రామానికి చెందిన యువకులు కొత్త వెంకట యాదవ్ ఆధ్వర్యంలో  ఆరెగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త వెంకట్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం సాధన కోసం బ్రిటిష్ వార్త అనేక పోరాటాలు చేశారని, పిన్నవయసులోనే భగత్ సింగ్ మృతి చెందారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఆయన స్వాతంత్ర పోరాట శైలి నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. విద్యార్థులు పది వార్షిక పరీక్షల్లో చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కొత్త వెంకట యాదవ్,పిశాచి శేఖర్ రెడ్డి, నూకల చంద్రశేఖర్ యాదవ్, నూకల సాయి యాదవ్, నూకల శివ యాదవ్,నందగిరి శ్రావణ్,నందగిరి మదన్, నందగిరి కార్తీక్,నందగిరి ప్రేమ్, ఉయ్యాల సచిన్, జొక్కల సాయి, తేజ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జలమే జీవం జలమే బలం

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**




చౌటుప్పల మున్సిపాలిక కేంద్రంలోని పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో తేదీ 22 మార్చి 2025 రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులకు జలమే జీవము అను అంశంపై అవగాహన సదస్సు అనంతరం విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనైనది ఈ కార్యక్రమానికి పాలకుర్ల శివ య్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకూర మురళి గౌడ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భూగర్భ శాస్త్ర నిపుణులు మరియు ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ జన్ జాన్వర్ జంగిల్ ఈ మూడింటి మనుగడ జలముతో ముడిపడి ఉన్నదని తెలిపారు. ఏటా సగటున 12 అడుగుల నీటిమట్టం పడిపోతుంది. ముఖ్యంగా మన ప్రాంత భూగర్భంలో వందల మీటర్ల వరకు గ్రానైట్ రాళ్లు ఉండుటవలన ఆ రాళ్లలోని ఫెల్స్పార్, ఫ్లోర్స్పార్ ఖనిజలవనాలు నీటిలో కరుగుట వలన మన త్రాగు నీటిలో సాగునీటిలో ఫ్లోరిన్ శాతము పెరుగుట వలన అనేక అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడుచున్నవి. ఆక్సిజన్ హైడ్రోజన్ అణువులని కలిపి చుక్క నీటిని కూడా తయారు చేయలేము. ప్రతి నీటి బొట్టు ని బంగారంగా పొదుపు చేయడమే మన ముందు ఉన్న కర్తవ్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మురళి గౌడ్ మాట్లాడుతూ నీరు కలుషితం కావడం వలన అనేక రకాల వ్యాధులు సోకేటువంటి ప్రమాదము పొంచి ఉన్నది. నీటిని పొదుపుగా వాడడమే కాకుండా స్వచ్ఛత చెడకుండా చూసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తమ అభిప్రాయములను తెలియపరుస్తూ నీటిని పొదుపుగా ఉపయోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఆ తర్వాత క్విజ్ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి  కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని లింగాపురంపాడు గ్రామానికి చెందిన శ్రీమతి షేక్ రిహానా బేగం (42),భర్త కీర్తిశేషులు ఎస్.కె హదీద్ కు క్యాన్సర్ వ్యాధి సోకి, కీమో థెరపీ ట్రీట్మెంట్ కు వెళ్తున్న పరిస్థితి.భర్త చనిపోవడం. కొడుకు చిన్న వయస్సు కావడంతో.కూతురు అల్లుడు ఇద్దరు మనవరాళ్ళు రిజ్వానా పఠాన్ అంజాద్ ఖాన్, పంచన చేరి, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఈ కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు.మీకోసం మేమున్నాం టీం నుండి ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి, పలువురు దాతల నుంచి సేకరించిన 20,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని సంస్థ బాధ్యులు తాండవ రాయుడు చేతుల మీదు చర్ల లోని మేమున్నాం కార్యాలయంలో బాధితులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు మనమంతా తలా ఓ చేయి వేసి సహాయమందిస్తే వారు అవలీలగా గట్టెక్కుతారని, ప్రతీ ఒక్కరూ కూడా సాటి వారిని ఆదుకోవడానికి ప్రయత్నించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, కొమరవరపు రవి, దొడ్డి సూరిబాబు, ప్రతాప్, దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక మార్పుకి శక్తివంతమైన చిహ్నాం భగత్ సింగ్

**భగత్ సింగ్ జీవితం ఒక ఉత్తమ పోరాటం పి వై ఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ**

**ప్రజా గొంతుక మార్చి 22 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి**



అశ్వరావుపేట:స్వతంత్ర సమరానికి,విప్లవాత్మక మార్పుకి ఒక శక్తివంతమైన చిహ్నాం భగత్ సింగ్.అని కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ అన్నారు.శనివారం అశ్వరావుపేట లో భగత్ సింగ్ 94 వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది.ఈ సభ ప్రగతిశీల యువజన సంఘ మండల అధ్యక్షులు కుంజ అర్జున్ అధ్యక్షతన జరిగింది.ఈ సభలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు,జిల్లా కార్యదర్శి  కోర్సా రామకృష్ణ.పాల్గొని మాట్లాడుతూ... స్వాతంత్ర్య ఉద్యమాలు భగత్ సింగ్,ఆయన సహచరుల స్వచ్ఛమైన పాత్ర అని,సర్వభౌమధికారం కోసం,లౌకికవాదం,సోషలిజం కోసం వారు పడ్డ తపన ఈ బలహీనతలను చిన్నవి చేస్తాయి అని,సమకాలీన భారతదేశానికి భగత్ సింగ్ ఒక ప్రత్యేకమైన ప్రధాన్యాతను కలిగివున్నాడు.దేశం మీద,ప్రపంచం మీద సామ్రాజ్యవాద దుందుడుకు పోకడాలు పెచ్చరిల్లుతున్నా,సామ్రాజ్యవాదపు దృష్టి ప్రపంచీకరణ విధానాలు లక్షలాది మంది కార్మికులు, రైతులు,వ్యవసాయ కార్మికులు,మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకున్నాయి.నయా వలసవాదంతో దేశ ఆర్థిక,రాజకీయ సర్వభౌమాధికారం కూడా ప్రమాదంలో పడ్డాయి అని,అన్ని రకాల మతతత్వ, ఉగ్రవాద శక్తులు దేశ ఐక్యతను, సమగ్రతను పేల్చివేసేందుకు ప్రయత్నిస్తున్నాయి అని, ఒక దోపిడీ స్వరూపం మారి మరో దోపిడి స్వరూపం వచ్చినట్లయితే ఇటువంటి పరిణామాలు తప్పక ముందుకొస్తాయని భగత్ సింగ్ ముందే హెచ్చరించాడు అని మాట్లాడారు.భగత్ సింగ్ ఆయన సహచరులు జీవితం,కృషిలో నాలుగు అసాధారణ అంశాలు ఉన్నాయని అవి “సామ్రాజ్యవాదం పై రాజీపడకపోవడం”, “మతతత్వాన్ని కులతత్వాన్ని తూదికంటా వ్యతిరేకించడం”, “బూర్జువాలు,భూస్వాముల పాలనను గట్టిగా తిరస్కరించడం”,”సమాజానికి ఏకైక ప్రత్యామ్నాయమైన మార్క్సిజం పట్ల, సోషలిజం పట్ల దృఢమైన విశ్వాసాన్ని కలిగి ఉండటం.ఈ విలువైన నాలుగు అసాధారణ అంశాలు కలిగి ఉన్నరనీ.భగత్ సింగ్ తన 24 వ ఏటనే దేశం కోసం జీవితాన్ని బలిదానంగావించాడు.దేశభక్తికి.త్యాగానికి లౌకిక విలువలకు.ఉత్తమ ఆదర్శాలకు ప్రతీకగా నిలిచాడు.నేటి మన యువతరానికి స్ఫూర్తిదాయకమైన మార్గదర్శకునిగా నిలిచే విశిష్ట వ్యక్తిత్వం భగత్ సింగ్ ది.భగత్ సింగ్ రాజకీయ జీవితం సుమారు ఏడు సంవత్సరాలు.కానీ తను ఉరికంభమెక్కి ఆత్మబలిదానం గావించే నాటికి దేశమంతా బాగా ఎరిగిన గాంధీ అంత పేరు ఉన్నది భగత్ సింగ్ కే,అత్యంత స్పష్టంగా స్వాతంత్రం అంటే కార్మిక... కర్షక రాజ్యాం గా.ఒక వ్యక్తిని మరో వ్యక్తి దోపిడి చేసే అవకాశం లేని సోషలిజం.లక్ష్యంగా ఉద్యమించాలని.అది విప్లవాత్మమైన మార్పుగా ఉండాలని బలంగా ఒక శ్రామిక వర్గ ప్రత్యనేమయాన్ని దేశముందు నిలిపిన క్రాంతికారుడు భగత్ సింగ్.నవ జవాన్ భారత సభ ప్రధాన కార్యదర్శిగా విప్లవ ఆశయాన్ని,సామ్రాజవాద వ్యతిరేక దేశభక్తి చైతన్యాన్ని ప్రజల్లోకి ప్రత్యేకించి యువకులలో విస్తరించే విధంగా తీవ్రంగా కృషి చేశాడు.సిక్కుల గురుద్వారాలపై మహంతులనే పూజారి వర్గపు ఆధిపత్యానికి నిరసనగా ప్రజాస్వామికంగా ఎంపిక చేయబడిన కమిటీలు ఉండాలనే ఉద్యమానికి,బబ్బర్ కలస, అండదండలిచ్చి, సమకాలిన సాంఘిక సంస్కరణ ఉద్యమానికి భగత్ సింగ్ సాహసోపేతంగా ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాడు.తనకంటే ముందు విప్లవకార్లుగా కృషిచేసిన గద్దర్ వీరుల నుండి లౌకిక వాదం,త్యాగ నిజాయితీని ఆయన అలవర్చుకున్నాడు.తన తొలి ఉద్యమ నిర్మాణ రూప మైన హిందుస్థాన్ రిపబ్లికాన్ అసోసియేషన్.తనను తాను మెరుగుపరుచుకుంటూ. టెర్రరిజం నుండి మార్క్సిజం దాకా ఎదిగాడు.హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లి కన్ అసోసియేషన్ గా తమ సంస్థ పేరును రూపొందించాడు.భగత్ సింగ్ రాజకీయ రంగ ప్రవేశం చేయడానికి ముందు అన్ని రకాల స్వతంత్ర ఉద్యమకారులకు వందేమాతరం ఒక నినాదం,తిలక్ ఇచ్చిన స్వాతంత్రం నా జన్మ హక్కు,అన్న నినాదం యొక్క ప్రాముఖ్యత మనకు అర్థమవుతుంది. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ప్రాచుర్యంలోకి తేవడానికి ముందు నవ జవాన్ భారత సభ వారి నినాదం.హిందుస్థాన్ జిందాబాద్.తర్వాత కాలంలో సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన జై హింద్.కు దీనికి పెద్ద భేదం లేదు.హిందూ అనేది ప్రాంతీయ నామంగా ప్రాచుర్యంలో ఉందనేది ఎరగనివారు దాన్ని మతపరమైనదిగా భావించే అవకాశం ఉంది అని.యువకుల్ని రాజకీయ కార్య చరణకు ప్రోత్సహించాల్సిన సంస్థ ఇచ్చే నినాదం స్పష్టంగా వినిపించాలి అని మిగిలిన రాజకీయవాదుల కు తమకు గల భేదాన్ని సూచించే విధంగా సూటిగా,వేడిగా ఉండాలి అలా రూపొందినది ఇంక్విలాబ్ జిందాబాద్ అన్న నినాదం దేశవ్యాప్తంగా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న.వందేమాతరం నినాదం స్థానంలో.విప్లవం వర్ధిల్లాలి,ఇంక్విలాబ్ జిందాబాద్ అనే దాన్ని విస్తృతంగా వ్యాప్తిలోకి తెచ్చినవాడు కామ్రేడ్ భగత్ సింగ్.భగత్ సింగ్ తోటి కామ్రేడ్లు విప్లవాన్ని స్పష్టంగా నిర్వహించారు సామ్రాజవాదాన్ని భారతదేశం లో భూ ప్రపంచంలో లేకుండా చేయడం వారి విప్లవ లక్ష్యాలలో మొదటిది.శ్రమజీవుల రాజ్యం ఏర్పడి కార్మిక కర్షకుల పునాదిగా సోషలిజం.సామ్యవాద వ్యవస్థ నిర్మాణం కావాలని ఆశించిన సుందర స్వప్నికుడు.ఆశా జీవి భగత్ సింగ్.విప్లవం ద్వారానే దేశానికి స్వాతంత్రం సిద్ధిస్తుందని విప్లవకారుల విశ్వాసం నింపిన వ్యక్తి భగత్ సింగ్ నేటి యువత ఆదర్శంగా తీసుకుని ఉద్యమాలలో ముందుకు పోవాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ పి వై ఎల్ నాయకులు కంగల వెంకటేష్,వాసం చిన్న గోగయ్య,కొమరం పరమేష్, మడకం నవీన్,తనం వేణు, కొండ్రు వెంకటేష్,యుకె నారాయణ మదివి విజేయ్,దేవ,తనం సిసింద్రీ,తనం రాజేష్ మరియు కొమరం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేద పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 22 :




హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పెద్దకొడపాక లోని శ్రీ వేద పాఠశాలలో శనివారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి తరగతి గదులలో విద్యాబోధన చేశారు. అనంతరం ఉపాధ్యాయులుగా ఉన్న విద్యార్థులు సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో విలువలతో కూడుకొని ఉన్నదని, ఉన్నత మైనదని అన్నారు.ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా కొయ్యడ శివ, డీఈవోగా అయాన్, డిప్యూటీ డిఈఓ గా హర్షిని, ఎంఈఓగా హరిణి, ఉపాధ్యాయులుగా శ్రీ సాక్షిత్, కార్తీక్, హిమశ్రీ, మేఘన, హార్దిక్ కుమార్, అవంతిక, వర్షిత్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు  వేద, ప్రియాంక, కీర్తి రెడ్డ పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో... ఇంటి స్థలం పత్రాలు మిస్సింగ్

- హైదరాబాద్ నుంచి కడ్తల్ వెళ్తుండగా.. మిస్సింగ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):






రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కర్కల్ పహాడ్ గ్రామంలో సయ్యద్ మౌలానా ఫెరోజ్ తండ్రి సయ్యద్ గౌస్ వయసు 38 సంవత్సరాలు, హైదరాబాదు రామంతపూర్ లో.. నివాసం ఉంటున్నారు... వృత్తి ఉద్యోగం... 2-3-474/49 ఆకాష్ నగర్ అంబర్పేట్ హైదరాబాద్ లో ఉద్యోగం చేస్తున్నాడు సయ్యద్ మౌలానా ఫెరోజ్ కి రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండలం కర్కల్ పహాడ్ అనే గ్రామ శివారులో 115 గజాల స్థలం ఉన్నది సర్వేనెంబర్ 52/3,50 డాక్యుమెంట్ నెంబర్...653/2022 ఈ యొక్క సంవత్సరంలో రిజిస్ట్రేషన్ కావడం జరిగింది తన ప్లాట్ చూడడం కోసం హైదరాబాదు నుండి కడ్తాల్ కు బయలుదేరిన బస్సులో డాక్యుమెంట్ మర్చిపోయి కడ్తాల్ లో బస్సు దిగాను.. ఈ యొక్క డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికినచో ఈయగలరని మనవి చేస్తున్నాను.... అలాగే శుక్రవారం అనగా మార్చి 21 2025 రోజున కడ్తాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. దయచేసి ఈ యొక్క ప్లాటుకు సంబంధించిన.. డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికినట్లైతే ఈ నెంబర్లకు కాల్ చేయవలసిందిగా కోరుతున్నాను....9542789646,8639860337 ఈ యొక్క నెంబర్లకు కాల్ చేసి వివరాలు అందజేసిన వాళ్లకు తగిన బహుమతి ఇవ్వబడును

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
ఆదివారం 23 మార్చి2025



# శ్రీ శ్రీ అభయ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి 1,00,000 విరాళం

డాక్టరేట్ అవార్డు గ్రహీత,ఓబీసీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప బిజెపి.
కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని ప్యాట గడ్డలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి మందిర నిర్మాణం కొరకు డాక్టరేట్ అవార్డు గ్రహీత,బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప 1,00,000 ఒక లక్ష రూపాయలు మందిర నిర్మాణం కొరకు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.తర్వాత ప్రత్యేకంగా పూజా కార్యక్రమం తదనంతరం వెన్న ఈశ్వరప్ప ను ఆలయ కమిటీ సభ్యులు గాదె మహిపాల్,బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, రవిచందర్,చంద్రకాంత్,ప్రభు నాయక్,శ్రీనివాస్ రెడ్డి,చలివేంద్రం మహేష్,పెరమళ్ళ వెంకటేష్ , మహేష్ నాయక్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయ్ శతజయంతి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్ప ల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలో గల హెూటల్ హైవే 9 లో భారత మాజీ భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు మున్సిపల్ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగాయి అందులో భాగంగా అటల్ బిహారీ వాజ్పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో గ్రామీణ సడక్ యోజన పథకం ప్రవేశపెట్టినారు.అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అటల్ జి మౌలిక వసతుల కల్పనలో తనదైన ముద్ర వేశారని భారత్ ను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఆయన కృషి శ్లఘనీయం అన్నారు.అదేవిధంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ వల్ల భారత్ పలు విధాల అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాట్లాడుతూ మన భారత మాజీ ప్రధాని అటల్ జి ఎన్నో సంస్కరణలు మన దేశానికి అందించారు అని కొనియాడారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ మాట్లాడుతూ దేశ ప్రజలకు ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి ఎన్నో సంస్కరణలు మన దేశానికి అందించారు అని కొనియాడారు.యొక్క కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి,పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి కాసుల వెంకటేశం గౌడ్,ఉడుగు యాదయ్య గౌడ్ బత్తుల జంగయ్య గౌడ్,చిలుకని మల్లేశం యాదవ్, పాలకూరల జంగయ్య గౌడ్,సాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, కడారి ఐలయ్య యాదవ్ ముత్యాల భూపాల్ రెడ్డి,వనం ధనంజయ,పిల్ల బుచ్చయ్య,గోశిక పురుషోత్తం, కడవేరు పాండు,తడక సురేఖ, ఉడుగు విజయలక్ష్మి, చేకూరి వెంకటేశం,అమృతం దశరథ ,గోశిక బిక్షపతి,పర్ని శ్రీనివాస్ రెడ్డి వరగంటి భాను ప్రకాష్, బొల్లమోని మమత, పెద్ద గొని జంగయ్య బండారు మహేందర్ రెడ్డి,ఊదరి రంగయ్య,శ్రీశైలం బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణు,ఇటికాల దామోదర్ రెడ్డి,మరియు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# యువ నేతకు జన్మదిన శుభాకాంక్షలు.

-ఎస్సీ 57 ఉపకులాల నాయకులు,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 22( ప్రజా గొంతుక):



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఆకులరామచందర్ గద్వాల జిల్లా హెూలీదాసరి సంక్షేమసంఘం జిల్లాఅధ్యక్షులు ఉప్పుఅంజి హెూలియదాసరిజిల్లానాయకులు, చిన్న కృష్ణలు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయు రారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... మా యువనేత తండ్రికి తగ్గతనయుడు, సౌమ్యుడు, తన చుట్టూ ఉన్న సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలనే ఆలోచన నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం తపన పడే వ్యక్తిత్వం గల యువ కెరటం బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# రంగారెడ్డి రూరల్ జిల్లా నూతన అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీరాములు అందెల

రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించనుంది – శ్రీరాములు అందెల ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



ఇటీవల రంగారెడ్డి జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన శ్రీ పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని ఈరోజు శంషాబాద్ లోని వారి నివాసంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ నూతన జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ సారిధ్యంలో రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించబోతుందని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ప్రజా ప్రతినిధులను భారతీయ జనతా పార్టీ సాధించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , కో కన్వీనర్ సంతోష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రె మల్లేష్ యాదవ్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్, మున్సిపాలిటీ అధ్యక్షులు బరిగెల హేమలత రాజు గౌడ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్, తుక్కుగూడ మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి.. ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : ఇరుకుల్ల వీరేశం



పెద్దపల్లి జిల్లా మే 19, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ , బి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు %ట్ట్రిజూం:7/వశ్రీఖఅస్త్రుఖువజూఖంంఎఎస్త్రశీజ.అఅ% ద్వారా మే 19 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ , బి.వినోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.




# తొమ్మిది సంవత్సరాలు జిల్లా బిజెపి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన ఏకైక వ్యక్తి బొక్క నరసింహారెడ్డి – శ్రీరాములు అందెల

– పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే వ్యక్తి బొక్క నర్సింహారెడ్డి – శ్రీరాములు అందెల ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులుగా 9 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించినటువంటి బొక్క నరసింహా రెడ్డి ని ఈరోజు నివాసంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో సాధారణ కార్యకర్త నుండి జిల్లా అధ్యక్షుడిగా పార్టీకి ఎనలేని సేవలు అందించినటువంటి గొప్ప వ్యక్తి బొక్క నరసింహారెడ్డి కొనియాడారు. అహర్నిశలు పార్టీ అభ్యున్నతి కోసం పనిచేస్తూ జిల్లాలో రాష్ట్ర పార్టీ అప్పగించిన ప్రతి కార్యక్రమాలను విజయవంతం చేసి రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లా బిజెపి శాఖకు మంచి పేరు తీసుకొచ్చినటువంటి బొక్క నరసింహారెడ్డి సేవలు మరువలేనివని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రె మల్లేష్ యాదవ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణా రెడ్డి, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# .గద్వాల చరిత్రను కాలగర్భంలో కలుపుతున్న ఘనులు...

కూతవేటు దూరంలో పోలీస్ స్టేషన్,అర్ధరాత్రి టిప్పర్లతో మట్టిమాఫియా హలచల్...
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 22( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం దగ్గర గల పురాతన "కొత్తబావి" ని గత కొన్ని యేండ్ల నుండి పిచ్చిమొక్కలతో నిండిపోగా దానిని అలాగే వదలి వేసారు. జిల్లా అభివృద్ధి వేగంగా పెరగడం దానికి తోడు భూమి విలువలకు రెక్కలు రావడం పక్కనే వున్న కొందరి నాయకుల కళ్లు పడటం రాత్రికి రాత్రే రాజులు నిర్మించిన పురుతన బావికాలాగర్భంలోకివెళ్ళిపోయింది.దీనిపై సీనియర్ సిటీజన్స్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా స్పందించిన కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు చరవాణి ద్వారా ఫోన్ చేసిపురాతన ఆలయాలను, బావులను సంరక్షించాలని వాటికి వెంటనే ఫినిషింగ్ వేసి మున్సిపల్ సూచికబోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎలాంటి కదలిక లేకపోవడం తో మరోసారి జిల్లా కలెక్టర్ ను కలవడానికి సీనియర్ సిటిజన్స్ సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా గద్వాల చరిత్ర పై అవగాహన ఉండే ప్రతి వ్యక్తి కూడా వాటిని కోపాడుకొనేలా కృషి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలు ఇంటిపన్నులు చెల్లించి గ్రామల అభివృద్ధి కి సహకరించాలి . డీపీవో వెంకయ్య ..


ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



ప్రజలు ఇంటి పనులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య అన్నారుశనివారం గుర్రంపోడు మండలం కోప్పోల్ గ్రామ పంచాయతీ నీ సందర్శించి నర్సరీ మరియు సెగరిగేషన్ షెడ్, స్మశాన వాటిక అములును పరిశీలించి అనంతరం మండల పరిషత్ కార్యాలయం గుడిపల్లి లో పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ వెంకయ్య మాట్లాడుతూ ఇంటిపన్నుల వసూలు, రాబోయే వేసవి లో నీటి సమస్య రాకుండా చూడాలని ఎప్పటికప్పుడు అందుబాటులో వుంటూ ప్రజలకి నీటిని అందించాలని ఆదేశించారు. గుర్రంపోడు మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు ఇంటిపన్నుల్లు చెల్లించి గ్రామ అభివృద్ధి కీ సహకరించలని పేర్కొన్నారు. ఈ సమావేశంలోమండల పంచాయతీ అధికారి ఎస్.పద్మ, పంచాయతీ కార్యదర్శులు జి. సతీష్, నాగరాజు, సత్తర్, సైదులు, శంకర్, జగదీష్ పాల్గొన్నారు

# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో పూజలు

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 22( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని నడిగడ్డలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలుఅభిషేకాలునిర్వహించారుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు సమర్పించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# హిందీ పరీక్షకు 99.87% మంది విద్యార్థులు హాజరు.. జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

జిల్లాలో నేడు జరిగిన 10వ తరగతీ హిందీ పరీక్షకు 99.87% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.హిందీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ 1 పరీక్షా సెంటర్ ను, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 5 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. హిందీ పరీక్షకు 7383 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7374 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అఖిలపక్ష నేతలతో కేఎల్ఆర్ భేటీ

ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలం విలీనంపై విజ్ఞప్తి. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన కిచ్చెన్న
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని అఖిలపక్ష నాయకులు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిశారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... మహేశ్వరాన్ని మహానగరంగా మార్చాలంటే ఫోర్త్ సిటీలో కలపాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్ ఉండాలంటే ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కోరిందని చెప్పారు.మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న రెండు మండలాలను ఫోర్త్ సిటీలో కలిపితేనే బాగుంటుందని ముఖ్యమంత్రి, మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు గ దృష్టికి తీసుకెళ్తామని లక్ష్మారెడ్డి చెప్పారు.జేఏసీ అధ్యక్షులు రఘుపతి సహా బీజేపీ నేతలు జంగయ్య యాదవ్, సుదర్శన్ రెడ్డి, మాదవాచారి, సుదర్శన్ యాదవ్, బీఆర్ఎస్ వర్కళ్ల యాదగిరి, హనుమగళ్ల చంద్రయ్య, కర్ణటి మనోహర్, సీపీఐ దత్తు నాయక్, సీపీఎం రవి సహా మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో ఉపకులాలకు మేలు: కేఎల్ఆర్

ఉపాధి, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు ఎక్కువ బీఎంసీ ఎస్సీ డిపార్ట్మెంట్ నూతన ఛైర్మన్ గా బొల్లపల్లి కుమార్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



ఎస్సీ వర్గీకరణతో ఆయా ఉపకులాలకు ఎంతో మేలు జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈరోజు కేఎల్ఆర్ చేతుల మీదుగా మహేశ్వరం నియోజవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీధర్ అధ్యక్షతన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ నూతన చైర్మన్ గా బోల్లపల్లి కుమార్ కు బాధ్యత అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి దీప భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎర్రవాపు ఇజ్రాయిల్, వత్తుల రఘుపతి, బాల్ నింగని జంగయ్య ,నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, సలహాదారుడు స్వర్నగంటి సుభాష్, మాజీ కార్పొరేటర్ రల్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు గట్టు బాలకృష్ణ,భాను ప్రసాద్ ,స్వర్ణగంటి విజయ్ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ పనులకు రెండు కోట్ల నిధులు మంజూరు,

సమీక్ష నిర్వహించిన రామచంద్రపురం కార్పొరేటర్,
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మార్చి 22,




ఈరోజు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న కార్పొరేటర్ కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్,డిఈ నరేందర్,ఏఈ దివ్య తో కలిసి రామచంద్రపురం డివిజన్లో జరుగుతున్న,జరగబోయే పనుల గురించి రివ్యూ మీటింగ్ జరిపిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .సుమారు 2.00 కోట్ల డ్రైనేజీ పనులు మంజూరు అయిన సందర్భంగా సీసీ రోడ్ లు కొరకు నిధులు కొరకు జోనల్ కమీషనర్ తో చేర్చించామురు,త్వరలోనే నిధులు మంజూరు చేస్తే అని హామీ ఇచ్చారు,కావున ఈఈ జెడ్సి తో ఫాలో అప్ చేసి మంజూరు అయ్యే విధంగా చూడాలి అని ఆదేశించిన కార్పొరేటర్.అలాగే రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న బాలవిహార్ పార్క్ పనులు త్వరగా పూర్తి చెయ్యాలి అని,అలాగే సుందరీకరణలో భాగంగా నూతన కాంపౌండ్ వాల్,ఓపెన్ జిమ్,ప్లే ఆపరేటర్స్ కూడా మంజూరు అయ్యాయి అని తగిన కాంట్రాక్టర్ లతో చర్చించి పనులు కూడా త్వరగా ప్రారంభించాలి అని అధికారులకు ఆదేశించిన కార్పొరేటర్.

# ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయండి

జోగు అంజన్న ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




ఉద్యమకారుల పోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో మౌలాలిలోని రాష్ట్ర కార్యాలయం నుండి నిర్వహించే ఉద్యమకారుల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి జోగు అంజన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేసి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపుకు కమిటీ వేయాలని, ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి అనేక రూపాలలో ఉద్యమకారుల ఆకాంక్షలైన వివిధ అంశాలపై విన్నవించడం జరిగిందని ఆయన అన్నారు.రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ముఖ్యమంత్రి కి ఉత్తరాలు రాయడం జరిగిందని, అసెంబ్లీ సమావేశాలలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క మరియు కునంనేని సాంబశివరావు ఉద్యమకారుల ప్రస్తావన తీసుకరావడంపై హర్షం వ్యక్తం చేస్తూ, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిరంతరం శ్రమిస్తుందని, ఉద్యమకారుల హక్కులను సాధించే వరకు తన అలుపెరుగని పోరాటం సాగిస్తుందని ఆయన అన్నారు.


# వైద్య నిపుణులకు సమీక్ష సమావేశం... డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలో మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్-1971 ప్రకారం అనుమతి పొందిన( అక్రిడేషన్ ) ప్రైవేట్ హాస్పిటల్స్ యొక్క స్త్రీ వైద్య నిపుణులకు సమీక్ష సమావేశంను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి నిర్వహించారు. జిల్లాలో 12 ఆసుపత్రులకు మాత్రమే అనుమతి ఉన్నది. అందులో ఒకటి ఈ మధ్యనే సీజ్ చేశారు. ఈ చట్ట ప్రకారం కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే గర్భస్రావం చేయుటకు అనుమతి ఇచ్చారు. గర్భవతి ప్రాణంకు ప్రమాదం అయినప్పుడు, గర్భవతికి మానసిక మరియు శారీరక ఆరోగ్యం కు హాని ఉన్నప్పుడు, అంగవైకల్యం గల బిడ్డ పుట్టే అవకాశం ఉన్నప్పుడు, బలత్కారానికి గురి అయి, గర్భం దాల్చినచో, కుటుంబ నియంత్రణ పద్ధతులు ఫెయిల్ అయినప్పుడు మాత్రమే గర్భస్రావం చేయుటకు అనుమతి కలదు. ఈ ఆసుపత్రులు తగిన రికార్డ్స్, రిపోర్ట్స్ నిర్వహణ చేయాలి. గర్భస్రావం పొందిన మహిళ యొక్క వివరాలను బహిర్గతం చేయరాదు. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ ( అమెండ్ మెంట్ ) 2021 ప్రకారం గర్భస్రావాలు చేయుటకు గర్భకాలంను 20 వారాల నుండి 24 వారాల వరకు పెంచారు కానీ ఇద్దరు స్త్రీ వైద్య నిపుణుల అనుమతి (కాన్సెంట్ ) ఉండాలి అని అన్నారు. ఈ చట్టం ప్రకారం వివాహం అయిన వారికి, కాని వారికి కూడా గర్భస్రావం చేయవచ్చు కాని మేజర్ అయి వుండాలి. మహిళ మైనర్ లేదా మానసిక స్థితి సరిగా లేనపుడు గార్డియన్ ల యొక్క అనుమతి తీసుకోవాలి. పై కారణాలు కాకుండా మరియు గర్భస్థ శిశువు లింగ ఎంపిక చేసిన లేదా వారికి గర్భ స్రావం చేసిన యెడల చట్ట ప్రకారం శిక్షా అర్హులు అవుతారని హెచ్చరించారు. ప్రతి నెల సంబంధిత రిపోర్టులు కార్యాలయంకు పంపించాలి అని అన్నారు.





# కొండగట్టు లో భక్తుల రద్దీ...

ప్రజా గొంతుక /,మల్యాల

ప్రముఖ పుణ్యక్షేత్రలలో ఒక్కటైన మల్యాల మండలం -కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని శనివారం భక్తుల రాకతో ఆలయంతో పాటు పరిసరాలు కిటకిటలాడాయి. క్యూలైన్లలో భక్తులతో సందడి నెలకొంది.స్వామివారికి ప్రీతికరమైన రోజులు మంగళ,శని వారాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది.అధిక సంఖ్యలో భక్తులు పుష్కరినిలో పవిత్ర స్నానం ఆచరించి, తలనీలలు సమర్పించి దర్శించుకుని స్వామివారికి అభిషేకాలు, మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి....

ప్రజా గొంతుక (పాపన్నపేట మార్చ్ 22)



స్నానం చేసేందుకు చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి నీట మునిగి మృతి చెందిన సంఘటన మండల కేంద్రం పాపన్నపేటలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన కట్ట ఏసు (30) పశు వులను మెపుతూ జీవితం గడుపుతున్నాడు.ఈనెల 20న పశు వులను మేపేందుకు గ్రామ శివారులోకి వెళ్లాడు.పశువులు వచ్చిన ఏసు తిరిగి రాలేదు.చుట్టూ పక్కల గాలించిన ఆచూకీ దొరకలేదు.శనివారం పాత చెరువు వద్ద ఏసు దుస్తులు, చెప్పులు కనిపించడంతో చెరువులో గాలించగా మృతదేహం లభ్యమైంది.స్నానానికి వెళ్లిన ఏసు ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు.మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఉరి వేసుకుని మహిళఆత్మహత్య.

ప్రజాగొంతుక పాపన్నపేట మార్చి 22



ఉరి వేసుకుని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఊట్ల భువనేశ్వరి (33) గత కొంతకాలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. అదే విషయమై తరచూ ఇంట్లో బాధపడుతుండేది. శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కాసేపటికి ఇంట్లోకి వచ్చిన కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం అంబులెన్సులో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుడు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్తతోపాటు ఇద్దరు కుమారులున్నారు.తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ముగిసిన కులకచర్ల తైబజార్ వేలం పాట

ప్రత్యేక అధికారి తహసిల్దార్ మురళీధర్,పంచాయతీ కార్యదర్శి, ఎంపీవో భాస్కర్ గౌడ్




కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో స్పెషల్ అధికారి మండల తహసిల్దార్ మురళీధర్, పంచాయతీ కార్యదర్శి,ఎంపీవో భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో కులకచర్ల గ్రామ అంగడి తైబజారు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బుధవారం జరిగే అంగడి తైబజార్ వేలం పాటలో గుద్దదారులు ఆరుగురు సభ్యులు పాల్గొన్నారు. సర్కారు వారి పాట ఎనిమిది లక్షల 97 వేల 232 రూపాయలు పలుకగా,గుత్తి దారుల్లో ఒకడైన పరసాపురం వెంకట్ రాములు 9,10,000 కు సొంతం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల దళిత సంఘాల అధ్యక్షులు కర్రె భరత్ కుమా,ర్ కడుమూరి రాంరెడ్డి,వేపూరి నరసింహులు,భోగం శ్రీశైలం,నాగని ఎల్లయ్య, కామునిపల్లి వెంకటయ్య,నాగని బిచ్చయ్య,సాలె రామస్వామి, నారాయణ,సంతోష్ గౌడ్, నరసింహులు గౌడ్,ఘంటసాల పెంటయ్య,చెవిటి వెంకటేష్,కటికే అరవింద్,మురళి,నవీన్,గణేష్, రమేష్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యాలకు ప్రతీక ఇఫ్తార్ విందు : మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి

గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇంత ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి మార్చి 22)





పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని ఆర్డిఓ రమాదేవి అన్నారు. శుక్రవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ బాలాజీ గార్డెన్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో మెదక్ ఆర్డీవో రమాదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, మైనారిటీ సంక్షేమ అధికారి జాముల నాయక్, ఇతర ప్రజా ప్రతినిధులతో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇంత ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని. చెప్పారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారుఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి జమ్మల నాయక్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఇఫ్తార్ విందులో మత పెద్దలు జావిద్ మౌలానా, ఖాబిల్, ఫజల్ అడ్వకేట్, మిల్లీ అసోసియేషన్ అధ్యక్షులు ఒమర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూపి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్, మల్ సాబ్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మజర్, సయ్యద్ ఒమర్ మోహియుద్దీన్, మునీర్ మొహియుద్దీన్, తాహెర్, హైమద్ అలీ బేగ్,తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలి..

– పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ..నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రేట్ బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నిందితులకు శిక్ష పడడంలో చాలా కృషి చేశాడు అని చెప్పాలి. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలి, కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్య మరియు హత్య యత్నం, చీటింగ్ కేసు లలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన మరియు లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కి సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం అందజేశారు,సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# .శ్రీకృష్ణ స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం.

గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 22(ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోని పల్లి గ్రామంనందు స్వయంభు శ్రీ క్రిష్ణ స్వామి దేవస్థానందు శనివారం సందర్భంగా దేవాలయ సన్నిధానంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అవుతారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి భక్తుల సహకారంతో ప్రతి శనివారం, అమావాస్య, ప్రతి ఉగాది ముందర భక్తులకు అన్నదానకార్యక్రమం ఏర్పాటు చేయించారు. అన్నదాత గౌళ్ళ నరసింహులు తండ్రి గౌళ్ళ కర్రన్న సద్ద లోని పల్లి గ్రామ నివాసి ఇప్పటికీ 3 సంవత్సరాలుగా ఉగాది ముందర 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు, ఈ అన్నదాన భక్తుని ఆదర్శంగా తీసుకొని మిగతా భక్తులు కూడా ముందుకు రాగలరని.. కోరుకుంటూ.. ఆ అన్నదాత స్వామివారికి ఇచ్చిన ముక్కు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో: శ్రీకృష్ణ స్వామి పూజ అర్చకులు : పూజారి కృష్ణయ్య మరియు పూజారి పాండురంగ స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుకు ఆహ్వానం

తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో 23-03-2025 ఆదివారం రోజున సాయంత్రం 5:30 గంటలకు వరంగల్ ఎల్బీనగర్ క్రిస్టల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజి శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ విచ్చేసి ఇఫ్తార్ విందులో పాల్గొంటారు.కావున మైనారిటీ సోదరులు,బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు విందులో పాల్గొనవలసిందిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆహ్వానిస్తున్నారు.






# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన నవీన్ గుప్త

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 22:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో ఇస్తారు ఇందు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యల హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నీళ్ల నిజాలు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

పుట్టుపూర్వోత్తరాల
పదాలకు చిక్కని
ప్రకృతి ధర్మం
ఫలితాల పర్యాయమే
నిలయం నియమాలు
నిత్య భ్రమనాలే
భూమి, ఆకాశం
మేఘాల వసుదైన వలయపు
నిత్య చక్రంలా
తపించే తాత్వికత
స్థానానికి నోచుకునే
తొట్టిలా తపించిన
తరికి అందించే
వంతుల వారీగా
జీవులకు జీవితాన్నిచ్చి
ప్రాణం లేని ప్రయాణం
స్వార్థానికి నోచుకోని
వంపుకు కూడదీసే
కుటీరపు భిన్న
నామాలతో భీష్మించుకున్న
భూతల తాపము
భావితరాలకు
నిలువచేసే నియమాలను
గుర్తెరిగిన పౌరులుగా
గమనించాలి
నాలాల రూపంలో
నదుల రూపంలో
వాగు వంకలా జీవనాన్ని
సాగిస్తున్న నిత్య
జీవ అమృతం
నీరు ప్రయాణాన్ని
మనుషుల మనుగడకు
మంచి నీరు రూపంలో
పసందైన వర్ణాన్ని
తీయనైన రుచిని
సాంద్రత సామర్థ్యాన్ని
సరి చేసే సొగసైన
మిలితము సంపూర్ణమే
భిన్న ప్రయోజనాల
భౌగోళికపు
బలీయమైన తోడు
మార్గాలను నేరిపే
మూలవాసం ముచ్చట్లు
మూర్తిభవించిన
సందర్భము వింతయే
లేని తనానికి నోచుకొని
నిత్య రాబడి
నిర్దిష్టమైన కాలాన్ని
ప్రామాణికంగా
ప్రాణుల జీవితాలు
ప్రభావితం చేసే
ప్రయోజనమైన ఇంజన్
పారేటి వాగులా
జీవనదులాజి
జోలెలు నింపే నిర్నేత
నీరుపై పుట్టిన
అక్షరాలు పునీతమైన
పుష్కరాలలో నుదుటిపై
జల్లుకున్న తీరులా
మోగిద్దాం నీటి ఆవశ్యకతను
నిత్యం అనునిత్యం నరుడా!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



# మతసామరస్యానికిప్రతీకరంజాన్

టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రంజాన్ మాసంలో నెల అంతా ఎంతో నిష్ఠతతో కఠినమైన ఉపవాసం తో ప్రార్థనలు చేస్తారని తెలిపారు.దేశ వ్యాప్తంగా ముస్లిం లు కులమతాలకు అతీతంగా సోదరభావంతో జరుపుకోవడం అభినందనీయమన్నారు.అల్లా ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి ధరావత్ వెంకన్న నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,ఏజిపి షఫీ ఉల్లా, మాజీ తండు శ్రీనివాస్ గౌడ్, జ్యోతి కరుణాకర్,వల్దాస్ దేవేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్,నేరెళ్ల మధు గౌడ్,పిల్లల రమేష్ నాయుడు, ఫారూఖ్, సాజిద్ ఖాన్, యాట వెంకన్న,ధర్మా, దండ అరవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# లడ్డు ప్రసాదం సేవలో శ్రీ రామ సేవా సమితి సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన శ్రీరామ సేవా సమితి 12 మంది సభ్యులు గోనె రాములు ఆధ్వర్యంలో శనివారం రోజు రాజన్న సిరిసిల్లలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో లడ్డు ప్రసాదం సేవకు తరలి వెళ్లారు.

# సూది లేకుండానే..షుగర్ పరీక్ష!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

రక్తంలో గ్లూకోజ్ స్థాయిని కొలవడానికి ప్రస్తుతం సూదిని వాడాల్సి వస్తోంది. అయితే బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పరిశోధకులు దీనికి ప్రత్యామ్నాయాన్ని కనుగొన్నారు. చర్మానికి కోతపెట్టాల్సిన అవసరం లేకుండా కాంతి సాయంతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిని కొలిచే మార్గాన్ని వారు కొను గొన్నారు. ఫొటోఅకౌస్టిక్ పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు ఉపయోగించుకున్నారు. కణజాలంలో గ్లూకోజ్ తీవ్రతను మాత్రమే కొలిచేలా దీన్ని తీర్చిదిద్దారు. ఇందుకోసం పోలరైజ్డ్ కాంతిని ఉపయోగించారు.



# కలగానే మిగిలిపోతున్న ఎన్ హెచ్ ఎంకాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల జీవితాలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




కలగానే మిగిలిపోతున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల జీవితాలు 25 సంవత్సరాలుగా ఎదురు చూపులు ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మరియు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... నేషనల్ హెల్త్ మిషన్ లో 2000 సంవత్సరం నాటి నుండి కేంద్ర ప్రభుత్వము 60 కేంద్రము శాతం రాష్ట్ర ప్రభుత్వం 40శాతం రాష్ట్రాలు కలిపి 100% నిధులతో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను నడిపిస్తున్న ప్రభుత్వాలు ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులను దేశవ్యాప్తంగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు.కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ద్వారా వివిధ భాగాలలో ఉద్యోగులను నియమించింది.నాటి నుండి నేటి వరకు అరాకొర వేతనాలతోనే కుటుంబాలను నడిపించుకుని నడిపించుకోలేక నేటి వరకు ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారు.కానీ మనకు స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ రాజకీయ పార్టీలు ప్రభుత్వ పరిపాలన కొనసాగించినప్పటికీ ఆనాటి నుండి నేటి వరకు ఏ ఒక్క ప్రభుత్వం అధికార రాజ్యం ఏలినప్పటికీ కనీస వేతనాల చట్టం ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ ప్రభుత్వాలు నేటి వరకు అమలు చేయలేక పోయినాయి.జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ అని ముద్దు పేరు పెట్టిన ప్రభుత్వాలు వారి తోటి చాలా సంవత్సరాలు వెట్టిచాకిరి చేపించుకున్నారే తప్ప వారిని మాత్రం ప్రభుత్వ ఉద్యోగులుగా నేటి వరకు గుర్తించలేని పరిస్థితి అధికారంలోకి వచ్చిన ఏ ఒక్క రాజకీయ ప్రభుత్వం కానీ కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను క్రమబద్ధీకరణ కాకపోగా మొన్న అధికారంలో ఉండి పోయిన బీఆర్ఎస్ పార్టీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ మాటే ఉండదు.అందరూ ప్రభుత్వ ఉద్యోగులుగానే ఉంటారు అని చెప్పిన కేసీఆర్ 10 సంవత్సరాల కాల పరిధిలో అనేక మార్పులు ఇంటికొక ఉద్యోగం అని,మూడు ఎకరాల భూమి అని అలాగనే ప్రతి ఒక్కరిని ధనవంతులుగానే చూస్తానని,నిరుపేదలుగా ఎవరు ఉండరనీ అని,చెప్పినా కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దురుసు అహంకారానికి పోయి అధికారం కోల్పోయిన సంగతికి అందరికీ తెలిసిందే.ఏఐటీయూసీ ఎర్రజెండా ఆధ్వర్యంలో అనేక రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ యావత్ భారత దేశంలో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక 44 చట్టాలను కేంద్రంలో గత 10 సంవత్సరాలుగా పరిపాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడలుగా విభజించి ఆదా నీ,అంబానీ నల్ల కుబేరుల కంపెనీ యజమానులకు వత్తాసు పలికే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడు అని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు.నరేంద్ర మోడీ బహిరంగ సభలలో అచ్చయ్య దీని ఆయేగా అని ప్రగల్ బలికిన నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగ సమస్య దేశంలో ఉండదని కార్మికులు యధాయచ్ఛగా పని చేసుకోవచ్చని సంతోషంగా బ్రతకగలరని చెప్పినా మోడీ ఇప్పుడు కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడలను కంపెనీ యజమానులకు ఆదాని అంబానీలకు నల్ల కుబేరులకు నరేంద్ర మోడీ వత్తాసు పలకడం మానుకోవాలని తిరిగి యధావిధిగా 44 చట్టాలను పునరుద్దించాలని అలాగే నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరనీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నడుస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను ఇతర రాష్ట్రాలలో రెగ్యులరైజ్ చేశారు.రెగ్యులరైజేషన్ చేసిన రాష్ట్రాలు ఐదు రాష్ట్రాల మణిపూర్,పంజాబ్,హర్యానా,హిమాచల్ ప్రదేశ్,మహారాష్ట్ర,తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ లో ఉద్యోగులందరినీ కూడా రెగ్యులరైజేషన్ చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.



# టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా పాలడుగు పరుశురాం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పాలడుగు పరశురాం నియమితులయ్యారు.సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టిపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం హైదరాబాద్ లోని తన కార్యాలయంలో నియామక పత్రాన్ని అందించిన్నట్లు పరశురాం శనివారం జిల్లా కేంద్రంలో తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీకి సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.పార్టీని నమ్ముకుని పని చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పిన టీపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాటలు తన నియామకంలో నియమయ్యాయని అన్నారు.అందుకు మహేష్ గౌడ్ కి,సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు.అందుకు తనపై ప్రీతం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సంధర్భంగా తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,సహచర మిత్రులకు, కృతజ్ఞతలు తెలిపారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు.

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులునవీన్ గుప్తా ఆధ్వర్యంలో,
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 22:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని మసీదు లో రంజాన్ మాసం పర్వదినం సందర్భంగా శివంపేట మరియు గూడూరు గ్రామాల ముస్లిం సోదరులకు శివంపేట గ్రామంలో గల మజీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. ఈ కార్యక్రమంలో గూడూరు శివంపేట మౌలి సాబ్ లు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,దావూద్ భాయ్, ప్రభు లింగం గౌడ్, మల్లేష్ యాదవ్,రిపోర్టర్ అజీజ్ బాయ్ దేవుని బోయిన కృష్ణ ,కములయ్య గారి వెంకటేష్,బిజిలిపురం సత్తయ్య, షేక్ అలీ, వజ్జే శ్రీనివాస్,సరిగారి నారాయణ,సంఘని శ్యాంసుందర్, అన్వర్ బాయ్,మహమ్మద్ షబ్బీర్ బాయ్ ,సద్దాం బాయ్,ఈసారపు రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్,బాసంపల్లి నర్సింలు సరిగారి హరికృష్ణ,కొడకంచి రమేష్ గౌడ్,దొడ్లే సాయి రోహిత్,అరిగి నాగరాజు,మహేష్ యాదవ్,కార్తీక్ యాదవ్,గౌడగూడెం ప్రవీణ్, వర్ధన్ ఇసుగారి మధు, వంజరిసాయి, మాధవచారి,సంఘని భరత్,సంఘని కుమార్,మ్యాస ఆంజనేయులు,నిఖిల్ ,కొత్తపేట నిశాంత్, సల్మాన్,భాయ్ మరియు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు నవీన్ గుప్తా అభిమానులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు సత్ ప్రవర్తనతో మెలగాలి..- పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సమాజంలో మంచి నడవడికలతో ఉండాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. శనివారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్, పొత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, పోలీస్ స్టేషన్ లలో రౌడీ షీటర్లుగా నమోదైన 41 మందికి సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎసిపి మాట్లాడుతూ క్షణిక ఆవేశంలో వివిధ సందర్భాలలో అనేక కేసులలో చిక్కుకొని సమాజంలో నివసించే వారితో గొడవలకు దిగి రౌడీ షీటర్ గా నమోదైన వారు రానున్న రోజుల్లో ప్రజలందరితో సక్రమంగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితుల్లో గొడవలకు, బెదిరింపులకు, అల్లర్లకు, తావు ఇవ్వద్దని ఒక్కసారి రౌడీ షీటర్ గా నమోదైన వారు పదేపదే కేసులకు పాల్పడితే వారి జీవితం అంధకారం అవుతుందని అది తెలుసుకొని వ్యవహరించాలని ఎట్టి పరిస్థితిలో అల్లర్లకు తావు ఇవ్వవద్దని సమాజంలో సత్ప్రవర్తనతో ఉంటే నమోదైన రౌడీషీటర్ ను సైతం తొలగించే అవకాశాలు ఉంటాయని రౌడీషీటర్ గా నమోదైన వారు తమ కుటుంబాన్ని విచ్చినం చేసుకోకుండా సమాజంలో ప్రజలందరితో కలిసి సుఖసంతోషాలతో జీవించే విధంగా వ్యవహరించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రావణ్ కుమార్, వెంకటేష్, రమేష్ గౌడ్, సి హెచ్ సన్నత్ కుమార్ లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ నూతన అధ్యక్షులను సన్మానించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 22 (ప్రజాగొంతుక):



భారతీయ జనతా పార్టీ సంస్థ గత నిర్ణయాలను, పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన కార్యక్రమాలను ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అధ్యక్షులకు అభినందనలు తెలుపుతూ నియోజకవర్గ సీనియర్ నాయకులు అశోక్ కురుమ, రవీందర్రావు,భాస్కర్, రెడ్డి,కె .నరేష్,రామరాజు ,బుచ్చిరెడ్డి ,కేశవులు, వసంత్ యాదవ్ ,నాగుల్ గౌడ్ ,నరేందర్ రెడ్డి ,నర్సింగ్ యాదవ్ ,చారి,ఎల్లేష్, రాధాకృష్ణ యాదవ్, సీతారామరాజు, వినయ, వరలక్ష్మి ,పద్మ , డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పరిచయ వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ సమక్షంలో శు క్రవారం మసీద్ బండ కొండాపూర్ పార్టీ కార్యాలయంలో చేశారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకిత భావం, చిత్తశుద్ధితో పనిచేస్తే తప్పకుండా అందరికీ పదవులు లభిస్తాయని అదేవిధంగా పార్టీ సంస్థగతంగా అభివృద్ధి చెంది భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించవచ్చునని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.తనపై నమ్మకం ఉంచి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతూ కచ్చితంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అందరి సహకారంతో రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను,కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ ఎప్పటికప్పుడు నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంస్థగతంగా పార్టీని అభివృద్ధి చేయడమే నా ఏకైక లక్ష్యమని దీనికిగాను నాయకులు ,కార్యకర్తలు ఏక అభిప్రాయంతో పనిచేసి రానున్న ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపుకు మనమంతా కలిసి పని చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలి అంటే సంస్థగతంగా పార్టీ అభివృద్ధి చెందాలని శ్రీనివాస్ రెడ్డి లాంటి అనుభవస్తుల సలహాలు, సూచనలు తీసుకొని రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో అన్ని డివిజన్ల లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఇప్పటినుంచే ఎవరైతే కార్పొరేటర్స్ గా పోటీ చేయాలనుకున్నవారు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు కాని 6 గ్యారంటీలను, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, మహిళలకు, యువతకు, వృద్ధులకు ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడుతూ అజాక్షేత్రంలో నిమగ్నం కావాలని నాయకులకు ,కార్యకర్తలకు సూచిస్తూ శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మహిళా మోర్చా, యువ మోర్చా ,ఎస్సి మోర్చా, ఎస్టీ మోర్చా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగుతున్నాం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 22 (ప్రజాగొంతుక):



డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ఎన్డీపీ అండర్ %ఎ-జ×ు×% లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శనివారం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. %=జజ% బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, ఎస్ఎన్డిపి జిహెచ్ఎంసీ డిఈ రాజు, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే.రాంచందర్, కొండల్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్, బచ్చు రాజు, ఖాజా పాషా, గోవింద్ చారీ, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పవన్, రాము, గోపాల్, సయ్యద్ మీర్ అలీ, అహ్మద్, సుభాష్, యాదగిరి, సురేష్, మహేష్ చారీ, రాజు, వినయ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి. జగిత్యాల జిల్లా కార్యవర్గ సమావేశం

ప్రజా గొంతుక /మల్యాల




మల్యాల:జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి గా కొల రాజేశం, గొల్లపల్లి మండల అధ్యక్షులుగా దేవరకొండ శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులు గా ఎం.డి నజీర్ పాషా, సంయుక్త కార్యదర్శి గా సిరికొండ గణేష్, వెల్గటూర్ మండల అధ్యక్షులు గా ధర్మాజి ప్రమోద్, సారంగాపూర్ అధ్యక్షులు గా న్యార బోయిన వంశీ, ప్రధాన కార్యదర్శి గా రసమల్ల రాకేష్, సంయుక్త కార్యదర్శి గా నలువాలా సుమన్, ఉపాధ్యక్షులు గా తుపాకుల జితేందర్, కోరుట్ల పట్టణ అధ్యక్షులు గా ఆధిపల్లి మహేష్, కోరుట్ల రూరల్ మండల అధ్యక్షులుగా మిట్టపల్లి గణేష్,కథలపూర్ మండల అధ్యక్షులు గా గండి రాజేశం, ప్రధాన కార్యదర్శి గా బుర్ర మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు గా మల్యాల ప్రశాంత్, సంయుక్త కార్యదర్శి గా మర్రిపల్లి గణేష్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు గా పాల కుర్తి రంజిత్, ఉపాధ్యక్షులు గా ముద్దసాని అజయ్, మల్యాల మండల అధ్యక్షులు గా సామల లక్ష్మి నారాయణ,ప్రధాన కార్యదర్శి గా ఆడెపు భరత్ కుమార్, బీర్పూర్ మండల అధ్యక్షులు గా చీర్నెని శ్రీనివాస్ లను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు అందించినట్లు జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ తెలిపారు.కొండగట్టు లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో ముందుకు పోతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఎంతో కృషి చేస్తున్నదని ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో పలు మండల ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శి లు గా నియామకమైన వారు తమకిచ్చిన పదవులను ఎంతో బాధ్యతతో నీతి నిజాయితీగా నిర్వహిస్తామని జగిత్యాల జిల్లాలో సంస్థ బలోపేతం కోసం కృషిచేసి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకేనపల్లి రాము, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అనిల్ రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్,ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, అధికార ప్రతినిధి కొల రాజేశం, సంయుక్త కార్యదర్శి ఏనుగుందుల గణేష్, ఉద్యమకారులు, సామాజిక సేవకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఘన స్వాగతంజగిత్యాల జిల్లా సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ఉపాధ్యక్షులు సుంకేనపల్లి రాము,కు జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్, ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, అధికార ప్రతినిధి కొల రాజేశం, సంయుక్త కార్యదర్శి ఎనగందుల గణేష్,కర్యకర్తలు స్వాగతం పలికి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు.

## మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమసంఘంఆధ్వర్యంలో...

ఇటిక్యాలమండలనూతనకమిటీఅధికారికఏర్పాటు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



జోగులాంబగద్వాలజిల్లామదాసికురువ,మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘంఆధ్వర్యంలో జిల్లాఅధ్యక్షులువెంకటేశ్వర్లుఆధ్వర్యంలోఇటిక్యాలమండలనూతన కమిటీఏర్పాటు,చేయడంజరిగింది. ఈకార్యక్రమానికిగౌరవఅధ్యక్షులు ఊరబాయితాయన్నముఖ్యఅతిథిగా,అతిథులుగాఉపాధ్యక్షులు ,రామాపురంతిక్కయ్య,సహాయకార్యదర్శులునక్కలపల్లికృష్ణ,మునగాలనరసింహులు, తిమ్మాజిపల్లి నరసింహులు,హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, హక్కులనుకాపాడేందుకు, కులజుల ఐక్యతను పెంపొందించేందుకు,ప్రభుత్వ ఉత్తర్వులను అమలుచేయించేందుకు ఈకమిటీబలమైనరక్షణకవచంగా ఉంటుందని వారు తెలియజేశారు. మదాసి కురువ మదారి కురువసంఘంనాయకులఆధ్వర్యంలోఇటిక్యాలమండలనూతనకమిటీనీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా మునగాల.నాగేంద్రం,ఉపాధ్యక్షులుగాకురువ. బుచ్చన్న (చాగాపురం) ఎర్రన్న (బుడ్డారెడ్డి పల్లె) రాముడు (గోపాలదిన్నె) గోకారి (ఉదండపురం) ప్రధానకార్యదర్శిగానక్కలపల్లికృష్ణ,కోశాధికారిగా (పెద్దదిన్నే)నాగరాజు గౌరవాధ్యక్షులుమునగాలకృష్ణ,సహాయకప్రధాన కార్యదర్శులుగావెంకటేష్ (చాగాపురం) సత్తన్న (నక్కలపల్లి )కేపీ.లింగన్న (చాగాపురం)లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులు సంఘంనాయకులుమాట్లాడుతూ,కమిటీమదాసి కురువమదారికురువ ఎస్సీ సంక్షేమ సంఘం పరిరక్షణలో ముఖ్య భూమిక పోషించనుంద నివారుమీడియాకుతెలియజేశారు.ప్రభుత్వఅధికారులతప్పుడువర్గీకరణను సవాలు చేసి ఎస్సీ హక్కులకోసంనిరంతరంపోరాడేందుకు ఈ నూతన కమిటీ సిద్ధంగా ఉంటుందనివారుతెలియజేశారు.

## బకాయి వేతనాలు చెల్లించాలనిమల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కోరుతూ

ఈనెల 25 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షులు తీట్ల శ్రీనివాస్ అధ్యక్షతన మండల మండల కమిటీ సమావేశం జరిగింది.అనంతరం అక్రమ అరెస్టులను కండిస్తూ నిరసన కార్యక్రమం చేశారు.అనంతరం మండల %వీూణూ% కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి %వీూణూ% గారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవిందర్ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు దాదాపు రాష్ట్రంలో ఆరు నెలల నుండి తొమ్మిది నెలల వరకు వేతనాల బకాయి పడ్డాయని వేతనాల కోసం ధర్నాలు చేస్తే తప్ప గ్రాంట్ ఇవ్వని పరిస్థితి ఉంది అని పంచాయతీ కార్మికులు వేతనాలు లేక అలమటిస్తున్నారని ప్రతినిత్యం పనులు చేస్తేనే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటున్నాయని స్వయంగా ముఖ్యమంత్రిగారు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనాలు జనవరి నుండి ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేస్తామని ప్రకటించిన మాట నేటికీ అమలు కాకపోవడం పంచాయతీ ఉద్యోగ కార్మికుల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు మొత్తం చెల్లించాలని వేత నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారాచెల్లించే విధానాన్ని తక్షణమే అమలు చేయాలని రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 వలన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల కార్మికులు అభద్రతా భావానికి లోనై అసంతృప్తితో చాలామంది చనిపోయిన పరిస్థితి ఉందని ఆ విధానాన్ని తొలగించాలని అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడంలేదని రాష్ట్రంలో ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఏ శాఖలో లేనటువంటి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని మా పంచాయతీ సిబ్బంది మీదనే పెట్టి దళితులైన 90 శాతం మందిని ఆదివారం సెలవులు పండగ సెలవులు ఉద్యోగ భద్రత లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారని స్వయంగా ముఖ్యమంత్రి గారే పంచాయతీ రాజ్ శాఖను పరిశీలించాలని ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దుకై నిర్ణయం తీసుకోవాలని గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందిని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కార్మిక వర్గం అంతా విజయవంతం చేయాలని కోరడమైనదిఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య ,మండల అధ్యక్షులు తీట్ల శ్రీనివాస్,కార్యదర్శి కవ్వంపల్లి దేవేందర్,పంగ భాస్కర్,రాయపాక లక్ష్మణ్, చెవుల రమేష్,గోల్లే మల్లేష్, తిట్ల ప్రేమ్ కుమార్, ఆసంపల్లి చంద్రయ్య, సుజాత, నాతరి రవీందర్ కార్మికులు



## దళితుల దేవుడు సీఎం రేవంత్ రెడ్డి

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల దేవుడు అని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ అన్నారు.అనంతరం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభ లో తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి దామోదర్ రాజనర్సింహకు కలకోట్ల యాకూబ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భీష్మాచారికి "సేవారత్న" అవార్డుకు ఎంపిక


ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారికి "సేవారత్న"అవార్డుకు ఎంపిక ఆయన సందర్భంగాఅభినందనలు తెలిపిన ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గత కొన్ని సంవత్సరాలుగా అవయవ శరీర నేత్రదానాలతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజహితం కొరకు పాటుపడుతున్న ఓదెల నివాసి డాక్టర్ మేరుగు భీష్మాచారికి సామాజిక సేవా రంగం లో""సేవారత్న"అవార్డుకు ఎంపిక చేశారు, హైదరాబాద్ కు చెందిన "సర్వేజనా సుఖినోభవంతు స్వచ్ఛంద సంస్థ "అధ్యక్షులు కార్యవర్గం ఈ అవార్డును ఉగాది జాతీయ పురస్కారాలలో భాగంగా ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లోని సుందరయ్య కళానిలయం మెయిన్ హాలులో సాయంత్రం ఇవ్వడం జరుగుతుంది.ఇట్టి ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసిన సంస్థ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులకు మరియు అవార్డు గ్రహీత డాక్టర్ భీష్మాచారికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు , ప్రతినిధులు చంద్రమౌళి,పృథ్వీరాజ్ ఆడెపు భాస్కర్ సత్యనారాయణ.మరియు ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్. ఓదెల టీంకు అభినందనలు తెలిపారు.

## కోతుల భారీ నుండి కాపాడండి






వలిగొండ మార్చి 22 ప్రజా గొంతుక ప్రతినిధి




వలిగొండ మండలం దాసిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన కొన పూరి బాలమ్మ మల్లయ్యలను శనివారం కోతులు ఇంట్లోకి వెళ్లి విపరీతంగా దాడి చేసి కరవడం జరిగింది వెంటనే వలిగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా ప్రధమ చికిత్స అనంతరం భువనగిరి ఏరియా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించడం జరిగింది. అధికారులు ఎన్నిసార్లు చెప్పినా గ్రామపంచాయతీ సెక్రటరీ.పట్టించుకోవడంలేదని బాధితులు పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో విపరీతంగా కోతుల నుండి ప్రజలను కాపాడాలని పలువురు అధికారులకు విన్నవించుకుంటున్నారు అధికారులు వెంటనే గ్రామాలలో కోతులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు



## పంట నేలకొరిగితే ఇలా చేయండి

### వ్యవసాయ విస్తరణ అధికారి ఏ, రాజు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల వీరేశం సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయిలో నిన్న కురిసిన వర్షానికి నేలకొరిగిన పంటపొలాల్ని వ్యవసాయ విస్తరణ అధికారి ఏ. రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నేలకు ఒరిగిన పొలాలలో ధాన్యం మొలకరాకుండా లీటరు నీటికి 50గ్రా.ఉప్పు కలిపి పడిపోయిన పైరుపై పిచికారి చేసుకోవాలన్నారు. ఇలా చేయడంతో ధాన్యం రంగు మారకుండా మొలకెత్తకుండ ఉంటాయని తెలిపారు.



## అకాల వర్షం వల్ల నష్టపోయిన

### పంటలను పరిశీలించిన బిజెపి నాయకులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం శుక్రవారం కురిసిన అకాల వర్షానికి రైతుల వరి, మొక్కజొన్న పంటలు నష్టపోయారని .దానిలో భాగంగా పెద్దపల్లి మండలంలోని చికురాయి గ్రామంలో మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పరిశీలించారు, బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. నిన్న కురిసిన అకాల వర్షం కారణంగా మొక్క జొన్న వరి పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి . ప్రభుత్వ అధికారులు అన్ని గ్రామాలలో పర్యటించి నష్టం జరిగిన రైతులకు న్యాయం చేయాలి. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. గత తెరాసా ప్రభుత్వం మోసం చేసినట్టుగా రైతులను ఈ ప్రభుత్వం కూడా పరిహారం ఇవ్వకుండా మోసం చేసినట్లుయితే రైతుల పక్షాన బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేసారు, ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మాజీ మండలాధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ మాజీ కౌన్సిలర్ రాజమహంత కృష్ణ ఓల్లే తిరుపతి ముంజ రాజేంద్రప్రసాద్ సతీష్ ఉమేష్ గాండ్ల రాజేష్ పలువురు పాల్గొన్నారు.

## నీటి ఆవశ్యకతపై అవగాహనా




శేరిలింగంపల్లి ప్రతినిధి, మార్చి 22 (ప్రజాగొంతుక): వరల్డ్ వాటర్ డే సందర్భంగా కొండాపూర్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో నీరు పొదుపు, ఇంకుడుగుంతలు అవసరం, నీటిని వృధా, తగ్గించడం,రాబోవు రోజులలో నీటి కష్టాలు ఎలా ఎదుర్కోవాలనే అంశం పై %శ్రీ% వాటర్ వర్క్స్ సిబ్బంది అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీ ఎం. రాజేష్, డి జీ ఎం శరత్ రెడ్డి, కొండాపూర్ డివిజన్ మేనేజర్ సందీప్, డోయేన్స్ మేనేజర్ విక్రమ్ రెడ్డి, ఏ, బి, సి, బ్లాక్ అసోసియేషన్ వారు కత్తుల శివకుమార్, జగన్మోహన్ రెడ్డి, ప్రసాద్ రావు. డాక్టర్ మల్లేష్ శ్రీరాంనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు



## నమ్మకమైన సేవలతో

### వినియోగదారుల మన్ననలు పొందాలి

### మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: నాణ్యమైన వస్తువులను విక్రయిస్తూ నమ్మకమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డు కాసరబాద్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సంధ్య మ్యాచింగ్ అండ్ శారీ సెంటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందాలంటే నాణ్యత ముఖ్యమని నాణ్యమైన వస్తువులను విక్రయించగలిగితే వినియోగదారుల నమ్మకాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, దుకాణ నిర్వాహకురాలు సంధ్య, కాంగ్రెస్ నాయకులు అబ్బాస్, రెబల్ శ్రీనివాస్, పిడమర్తి ప్రసాద్, పిడమర్తి శంకర్, సైదులు, రవీందర్, విజయ్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.



## అకాల వర్షంకి నష్టపోయిన

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు ఎలిగేడు మండలంలోని గ్రామంలో శనివారం వడగండ్ల వర్షానికి రైతులు పండించిన కొంచెం వరి పంటలు వర్షం దాటికి దెబ్బ తినడంతో భాజపా జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన పంటకు నష్టపరిహారం ఎకరానికి 25000 వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బత్తిని శ్రీనివాస్ ఎర్ర మల్లేష్ కొక్కిరాల దామోదర్ రావు, రంజిత్ రెడ్డి రైతులు పాల్గొన్నారు



## అంజన్న జయంతి ఉత్సవాల

## పై సమీక్షా సమావేశం

ప్రజా గొంతుక /మల్యాల మల్యాల మండలం లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం లో శనివారం రోజున జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా క్యూ లైన్లు,ప్రత్యేక దర్శనం క్యూ లైన్లు, స్నానపు గదులు, సులభ్ కాంప్లెక్స్ ఏర్పాట్ల కోసం నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. జయంతి జరిగే 3 రోజుల పాటు మండల అదికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీకాంత రావు, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,డిఎస్పీ, ఆర్ డి.వో, డి పీవో,మల్యాల ఎమ్మార్వో మునిందర,ఎంపిడివో స్వాతి,సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, ఎస్సై నరేష్ కుమార్,సందీప్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

